@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
గురువారం
08 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :96
పేజీలు : 12 వెల : 5/-
IN MEDIA PUBLICATION PVT LTD




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

## కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు
- 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'
- తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదు
- దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారు.
- ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేది
- ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోంది



## ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్



- స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై సుప్రీంకోర్టులో మరో కీలక మలుపు
- నాటి తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలైంది
- పిటిషన్‌ను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి వెల్లడి



## పొదుపుమంత్రం పాటించక తప్పదు!

- నీటి సరఫరా తగ్గి తలపట్టుకుంటున్న జలమండలి
- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు అధికం కావడంతో హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సమస్య ముప్పు
- ప్రతి ఒక్కరూ నీటిని బాధ్యతగా వాడుకోవాలని జలమండలి అంటోంది.

హైదరాబాద్

కృష్ణమ్మ కరుణిస్తున్నా, గోదారి గొంతు తడుపుతున్నా హైదరాబాద్ మహానగరం దప్పిక తీరడం లేదు. దాహంతో అల్లాడిపోతున్న ప్రాంతాలు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి తీవ్ర నిరాశ మిగల్చగా వర్షాభావ పరిస్థితులు నగరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అడుగంటిన భూగర్భజలాలతో బోరుబావులు ఎండిపోతుండగా రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోతుండటం కలవరపెడుతోంది. - మిగతా9లో

## సీఈసీ రాజీనామా చేసే వరకు

# పోరాడతాం

- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో మోదీ రాజీనామా చేయించాలి
- ఆందోళనను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా.. నిరంకుశత్వానికి నిదర్శనం
- సర్‌ను తక్షణమే నిలిపివేయాలి
- ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోంది
- ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్‌గా కుట్ర జరుగుతోంది
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతాం
- ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారు. ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారు



హైదరాబాద్

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనలను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శమని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నించిన రేవంత్‌రెడ్డి, కేరళం సీఎం సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. "ఇది కాంగ్రెస్ సమస్య కాదు, ఈ దేశ ప్రజల సమస్య అందుకే ప్రధాని మోదీ మీరు భావోద్వేగానికి గురికాకండి. జ్ఞానేశ్‌కుమార్‌తో రాజీనామా చేయించండి. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, పేద ప్రజలు ఓటు వేసేందుకు ఈ ఎన్నికల సంఘాన్ని ఉపయోగించండి. లేకపోతే ఈ ఉద్యమం ఆపేది లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో రోడ్డు నుంచి పార్లమెంట్ దాకా, ఏం జరిగినా సరే, మేము నిశ్శబ్దంగా - మిగతా9లో



## ఎంపీలను కొడతారా

## ఇక్కడి నుంచి కదిలేదే లేదు

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!



## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా..

- బ్రాహ్మణ ఓట్లపై కాంగ్రెస్ గురి
- యూపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణ నేత ఆరాధన మిశ్రా నియామకం
- బ్రాహ్మణ ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పాత వ్యూహం
- 2017లోనూ ప్రశాంత్ కిశోర్ సలహాతో ఇదే ప్రయోగం విఫలం

## దసరాకు ప్రత్యేక బస్సులు సిద్ధం

- దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు..
- 30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ
- రాష్ట్రంలోని వివిధ జోన్ల నుంచి వేల సంఖ్యలో సర్వీసుల ఏర్పాటు
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించిన టికెట్ ధరలు అమలు
- అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం



హైదరాబాద్

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికులు తమ స్వగ్రామాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు బుధవారం ప్రకటించింది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, కరీంనగర్ జోన్ పరిధిలో అత్యధికంగా 3,533 బస్సులు (ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1,175, వరంగల్ 530, ఖమ్మం 678) - మిగతా9లో

## యాదాద్రి పవర్ ప్లాంట్

# పాపం ఎవరిది



- డిస్కంలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ఏమీ లేదు
- ఎల్‌నినో ఎఫెక్ట్‌తో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది
- తాజాగా రోజువారీ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరుకుంది.
- కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుంది
- కొందరు నేతలు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, ప్రైవేటీకరణ అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుందన్న భట్టి కొందరు నేతలు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారని మండిపడ్డారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని భట్టి సూచించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు కనీసం బొగ్గు కేటాయింపులు లేకుండానే కర్మాగారం నిర్మించిన బీఆర్ఎస్ రాష్ట్రంపై - మిగతా9లో



## దిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

- గర్భిణి, చిన్నారితో సహా ముగ్గురు మృతి
- సీమాపురిలో భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు

## సంపాదకీయం

# అమెరికా నిజంగానే దివాళా తీస్తుందా?

మొదటి నుంచీ ఎలాన్ మస్క్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ఇతరులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు.. తాను ఆ భవిష్యత్తును తయారు చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఎలక్ట్రిక్ కార్ల నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఆయన చేసిన ప్రయోగాలు అందుకు ఉదాహరణ. అందుకే అమెరికా ఆర్థిక భవిష్యత్తుపై ఆయన చేసిన హెచ్చరికను కూడా మార్కెట్లు, టెక్ ప్రపంచం, పెట్టుబడిదారులు ఆసక్తిగా గమనిస్తున్నాయి. “ అమెరికా దివాళా తీసే అవకాసం ఉంది” అని చెప్పినప్పుడు అది సాధారణ కామెంట్‌గా మిగలలేదు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వర్గాల్లో చర్చ మొదలైంది.మస్క్ చెప్పింది నిజంగా అమెరికా రేపే దివాళా తీస్తుందన్న హెచ్చరికేనా? లేక భారీగా పెరుగుతున్న అప్పులు, వడ్డీ భారం, బడ్జెట్ లోటు గురించి ఆయన చెబుతున్న అసలు సమస్యను మనం మరో కోణంలో చూడాలనా? అమెరికా జాతీయ రుణం గురించి మాట్లాడినప్పుడు మస్క్ ఈ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ఏఐ రోబోటిక్స్ సాంకేతికతలు గనుక లేకపోతే అమెరికా ఆర్థికంగా తీవ్ర చిక్కుల్లో పడుతుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడానికి ఇవి తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.అయితే మస్క్ మాటల అంతరార్థం “అమెరికా దగ్గర రూపాయి (డాలర్) కూడా లేకుండా పోయింది” అని కాదు; పెరుగుతున్న అప్పుల వేగాన్ని దేశ ఆర్థిక వృద్ధి దాటలేకపోతే అసలు సమస్య మొదలవుతుందనేదే ఆయన ఆందోళన. అమెరికా ఇప్పటికే అప్పులపై చెల్లిస్తున్న వడ్డీ ఖర్చు రికార్డు స్థాయికి చేరడమే ఈ భయానికి ప్రధాన కారణం.అమెరికా జాతీయ రుణం ఇప్పటికే 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక విధానాలు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగలేవని, రుణం–జీడీపీ నిష్పత్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని అమెరికా ట్రెజరీ స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిఇక్కడ అసలు సమస్య అప్పు చేయడం మాత్రమే కాదు, దానిపై చెల్లిస్తున్న వడ్డీ భారం ఏటికేటా కొండలా పెరిగిపోవడం. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికే ఏడాదికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. అంటే ప్రభుత్వం సేకరించే ప్రతి ఐదు డాలర్ల ఆదాయంలో దాదాపు ఒక డాలర్ కేవలం వడ్డీలకే సరిపోతోంది. “అప్పు చేసి పప్పు కూడు తిన్నంత కాలం బాగానే ఉన్నా, అసలు కంటే వడ్డీయే ఎక్కువైనప్పుడు” అసలు కథ మొదలవుతుంది. అమెరికా విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుండటంతో ఆర్థిక నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన ‘రిజర్వ్ కరెన్సీ’ అయిన డాలర్‌ను ముద్రించే అధికారం అమెరికాకు ఉంది. కాబట్టి దేశం పూర్తిగా దివాళా తీసి, మూతపడిపోతుందనే కోణంలో మస్క్ వ్యాఖ్యలను చూడలేం. కానీ, పెరుగుతున్న అప్పుల వల్ల వడ్డీ భారం పెరిగి, దానికోసం మరింత అప్పు చేయాల్సి రావడం, దానివల్ల మార్కెట్‌లో వడ్డీ రేట్లు మరింత పెరిగిపోవడం లాంటి ‘డెట్ స్పైరల్’ ఏర్పడే ప్రమాదం ఖచ్చితంగా ఉంది. దిగ్గజ ఆర్థికవేత్త రే డాలియో, జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డైమన్ వంటి వారు కూడా ఇదే రుణ విషవలయం గురించి అమెరికాను హెచ్చరించడం గమనార్హం.అప్పుల సుడిగుండం నుంచి బయటపడటానికి ఏ దేశానికైనా రెండే మార్గాలుంటాయి: ఒకటి ఖర్చులు తగ్గించుకోవడం, రెండు ఆర్థిక వ్యవస్థను వేగంగా పెంచడం. మస్క్ రెండవ మార్గాన్ని ఎంచుకున్నారు. రోబోటిక్స్ రంగాల వల్ల మానవ ఉత్పాదకత పదింతలు పెరిగితే, వస్తువులు, సేవల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరిగి, ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తుంది.ఫలితంగా అప్పు–జీడీపీ నిష్పత్తి తగ్గుతుందని మస్క్ భావిస్తున్నారు. ఆయన ఆలోచనలో రోబోట్ అనేది కేవలం ఒక యంత్రం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించే గ్రోత్ ఇంజిన్. అయితే, అంత త్వరగా అంతటి ఉత్పాదకతను సాధించగలదా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.అమెరికాలో పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తితే అది వారి సొంత సమస్య మాత్రమే కాదని, గ్లోబల్ ఎకానమీలో భాగంగా భారత్‌పై కూడా దాని ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని మనం గ్రహించాలి. అమెరికా బాండ్ యీల్డ్స్ పెరిగితే విదేశీ పెట్టుబడిదారులు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి తమ డబ్బును ఉపసంహరించుకుని అమెరికా ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనివల్ల భారత స్టాక్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు రావడమే కాకుండా రూపాయి విలువ పడిపోయే అవకాశం ఉంది.డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే మన దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా ఖర్చులు ప్రియమవుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగి హైదరాబాద్‌లో ఉండే ఒక సామాన్య కుటుంబం నెలవారీ బడ్జెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది. భారతీయ ఐటీ రంగానికి ఇది రెండు రకాల పరిణామాలను తెచ్చిపెట్టవచ్చు. ఒకవైపు అమెరికా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రాజెక్టులను కుదిస్తే ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు, తమ ఖర్చులను వేగంగా తగ్గించుకోవడానికి వారు ఆశ్రయిస్తే, మన ఐటీ కంపెనీలకు సరికొత్త అవకాశాలు తలుపు తడతాయిమొత్తానికి, మస్క్ చెప్పినట్లుగా అమెరికా వెంటనే దివాళా తీయకపోవచ్చు కానీ, పెరుగుతున్న అప్పులు మరియు వడ్డీ భారం నిజంగానే ఆ దేశానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మస్క్ హెచ్చరికలో కొంత అతిశయోక్తి ఉన్నప్పటికీ, అమెరికా అప్పుల సమస్యను ప్రపంచం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయలేదనేది పచ్చి నిజం.అందుకే ఇప్పుడు ఆలోచించాల్సింది “అమెరికా దివాళా తీస్తుందా,లేదా?” అని కానే కాదు, పెరుగుతున్న అప్పుల భారం కంటే వేగంగా, అమెరికా తన ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించగలదా లేదా అనేదే! దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# యూపీఐ చెల్లింపుల వెనుక ఖర్చెవరిది?



భారతదేశంలోని డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌స్పేస్ (యూపీఐ) ఒక విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. ఒక క్యూఆర్ కోడ్‌తో క్షణాల్లో డబ్బు చెల్లించవచ్చు. వినియోగదారుడిపై నేరుగా ఎలాంటి రుసుము లేకపోవడం యూపీఐ విస్తరణకు ప్రధాన కారణాల్లో ఒకటి. అయితే అధిక విలువ కలిగిన కొన్ని వ్యాపార లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించాలన్న నిర్ణయం యూపీఐ ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తున్నది. 2026 అక్టోబర్ 15 నుంచి రూ.2,000కు మించిన నిర్దిష్ట వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించనున్నది. ఇకపై యూపీఐ వాడిన ప్రతిసారీ వినియోగదారుడు రుసుము చెల్లించాల్సి వస్తుందని కాదు. ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి చేసే చెల్లింపులు ఉచితంగానే ఉంటాయి. అలాగే రూ.2,000 వరకు చేసే వ్యాపార చెల్లింపులపైనా ఈ రుసుము ఉండదు. క్యూఆర్ కోడ్ ద్వారా యూపీఐ చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు కూడా కొన్ని రక్షణలు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 96 శాతం వ్యాపార లావాదేవీలు ఈ కొత్త రుసుము పరిధిలోకి రావు. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ఎండీఆర్ అనేది వినియోగదారుడిపై నేరుగా విధించే పన్ను కాదు. వ్యాపారి డిజిటల్ చెల్లింపును స్వీకరించడానికి చెల్లించే వ్యవస్థాపక రుసుము. ఉదాహరణకు రూ.10,000కు సంబంధించిన లావాదేవీపై 0.4 శాతం రుసుము అంటే రూ.40 అవుతుంది. కొన్ని లావాదేవీలకు గరిష్ఠ పరిమితులు, కొన్ని ముఖ్యమైన రంగాలకు ప్రత్యేక రేట్లు కూడా ఉన్నాయి. ఈ మార్పు వెనుక ఆర్థిక కారణం కూడా ఉన్నది. యూపీఐ వినియోగదారుడికి ఉచితంగా కనిపించినప్పటికీ, దాన్ని నిర్వహించడం మాత్రం ఉచితం కాదు. బ్యాంకులు, చెల్లింపు సంస్థలు సర్వర్లు, సైబర్ భద్రత, మోసాల నివారణ, సమాచార వ్యవస్థల నిర్వహణ, వినియోగదారుల సేవల కోసం నిరంతరం ఖర్చు చేయాలి. 2026 ఆగస్టులోనే యూపీఐ ద్వారా సుమారు రూ.2,400 కోట్ల లావాదేవీలు జరిగాయి. వాటి మొత్తం విలువ దాదాపు రూ.27.7 లక్షల కోట్లు. ఇప్పటివరకు జీరో ఎండీఆర్ విధానాన్ని ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాల ద్వారా కొనసాగించింది. దీని వల్ల చిన్న దుకాణదారుడు కూడా ఎలాంటి లావాదేవీ రుసుము గురించి ఆలోచించకుండా యూపీఐ చెల్లింపులను స్వీకరించగలిగాడు. అయితే యూపీఐ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మొత్తం వ్యవస్థ నిర్వహణ ఖర్చును ప్రభుత్వమే భరించాలా? కొత్త మార్గాలను అన్వేషించడం అవసరమా అనే చర్చ జరుగుతున్నది. యూపీఐ చెల్లింపులపై రుసుము విధించడంపై రాజకీయ వివాదం కూడా ఉన్నది. అమెరికా ఒత్తిడి, అంతర్జాతీయ చెల్లింపు సంస్థల ప్రయోజనాల కారణంగానే ఈ మార్పు తీసుకొచ్చారని ప్రతిపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు. వీసా, మాస్టర్ కార్డ్ వంటి అంతర్జాతీయ చెల్లింపు సంస్థలు సాధారణంగా వ్యాపారుల నుంచి రుసుములు వసూలు చేసే విధానంలో పనిచేస్తాయి. దీనికి భిన్నంగా భారతదేశం యూపీఐని దాదాపు జీరో రుసుముతో అభివృద్ధి చేసింది. రాజకీయ వివాదాల సంగతి పక్కనపెడితే అసలు ఆందోళన మాత్రం చిన్న వ్యాపారులపై పడే ప్రభావం. పెద్ద వ్యాపార సంస్థ ఒక చిన్న రుసుమును భరించగలిగినా, తక్కువ లాభాలతో నడిచే చిన్న దుకాణదారుడికి అది భారంగా మారుతుంది. వ్యాపారి ఆ ఖర్చును తన లాభంలో నుంచి భరించవచ్చు, లేక పోటీ పరిస్థితులను బట్టి వస్తువులు, సేవల ధరల్లో పరోక్షంగా సర్దుబాటు చేయవచ్చు. వినియోగదారుడిపై నేరుగా ఈ రుసుమును వేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, ఆ నిబంధన అమలు ఎలా జరుగుతుందన్నది కీలకం. అందువల్ల యూపీఐపై చర్చను ‘ఇక నుంచి చెల్లింపులకు రుసుము’ అనే సరళమైన ప్రశ్నకు పరిమితం చేయకూడదు. యూపీఐ విజయానికి కారణమైన సరళత, తక్కువ వ్యయం, ప్రజల నమ్మకం దెబ్బతినకుండా, ఈ భారీ డిజిటల్ మౌలిక వ్యవస్థను దీర్ఘకాలం ఆర్థికంగా నిలకడగా ఎలా నిర్వహించాలన్నదే అసలు ప్రశ్న. యూపీఐని కోట్లాది ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నమూనాను కాపాడుతూనే, దాని నిర్వహణ ఖర్చును ఎవరు, ఎంతవరకు భరించాలి? ఈ ప్రశ్నకు సమతుల్యమైన సమాధానమే భవిష్యత్తులో యూపీఐ విజయాన్ని నిర్ణయిస్తుంది.

# ఈసీ వివాదం.. ప్రజాస్వామ్య గందరగోళం



ఎన్నికల సంఘం కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు కేవలం అధికార–విపక్షాల మధ్య సాగే రాజకీయ రగడ మాత్రమే కాదు, ఇది రగులుతున్న కాగడా. అది సంస్థాగత చట్టబద్ధతకు, పారదర్శకతకు సంబంధించిన లోతైన ప్రశ్న. భారత ఎన్నికల సంఘం ఈసీఐ) సాధారణ ప్రభుత్వ విభాగం కాదు. ఇది రాజకీయ, ప్రభుత్వ కుట్రల ఎత్తుగడలు, ఏ పనిచేసైనా గెలిచితీరాలి అనే నిరంతర ఎన్నికల దుర్మార్గాలు. రాజ్యాంగం అధికరణ 324 కింద ఏర్పాటైన ఒక స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ ఈసీ. ఓటరు జాబితా తయారీ నుంచి ఎన్నికల నిర్వహణ వరకు దీని నిర్ణయాలు దేశ ప్రజాస్వామ్య పునాదులను నిర్దేశిస్తాయని పాఠాలు వింటున్నాం. మరోవైపు ఇటీవల ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై కథనాలు వెలువడుతున్నాయి. సీఈసీ తీరుపై పోరాటాలు, ఆందోళనలు ధర్నాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ పత్రిక వెల్లడించిన అంతర్గత పత్రాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్) ప్రక్రియ తీరుపై 10 నెలల్లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు (సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి) 14 సార్లు కీలక అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొన్నది. అభ్యంతరాల్లో కీలకమైనది, ఫామ్ 6 మార్పు. కొత్త ఓటరు నమోదు కోసం ఉద్దేశించిన ‘ఫామ్ 6’లో పౌరులు తమ తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల పేర్లు గత జాబితాలో ఉన్నాయా లేదా చెప్పే ఒక డిక్లరేషన్‌ను ఈసీ పొందుపరిచింది. నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన ఫామ్‌ను మార్చాలంటే ‘రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960’కు సవరణ చేయాలి. అలాంటి సవరణ ఏదీ లేకుండా, కమిషన్ పూర్తి ఆమోదం లేకుండా మార్పులు ఎలా జరిగాయన్నది కీలక ప్రశ్న. ‘నమోదు’ పేరుతో, ‘తొలగింపు’ అధికారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్’ (ఈఆర్‌వో) పరిధిలోనిది. అయితే, కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ వ్యవస్థల ద్వారా స్థానిక అధికారుల నిర్ణయాలను తలకిందులు చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. చట్టం కల్పించిన అధికారాలను ఒక కంప్యూటర్ కోడ్ లేదా కేంద్ర సర్వర్ అధిగమించకూడదు. ఉదాహరణకు బెంగాల్ అప్పీళ్ల వివాదం. లక్షల సంఖ్యలో ఓటర్ల తొలగింపు, పునరుద్ధరణలకు సంబంధించి ఎన్నికల సంఘం పేరిట దాఖలైన అప్పీళ్లకు చట్టబద్ధమైన ముందస్తు అనుమతి ఎవరిచ్చారనే ప్రశ్నకు సమాధానం కరువైంది. కొంచెం గతం నుంచి తవ్వుకుంటే తప్ప అర్థం కాదు. సంస్థాగత విశ్వసనీయత విషయంలో రాజకీయ పార్టీల వైఖరి ఏ విధంగా మారుతుందో చెప్పేందుకు 2006– 2026 మధ్య కాలంలోని పరిస్థితుల పోలిక అద్దం పడుతుంది. 2006లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ పాలనలో ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాను తొలగించాలంటూ బీజేపీ మిత్రపక్షాలకు చెందిన 205 మంది ఎంపీల సంతకాలతో రాష్ట్రపతికి వినతిపత్రం ఇచ్చింది. కాంగ్రెస్‌కు చెందిన ఒక ట్రస్టుతో నవీన్ చావ్లా కుటుంబ సభ్యులకు ఆర్థిక సంబంధాలు ఉన్నాయని తెలిపింది. నాటి ప్రతిపక్ష బీజేపీ నీతులు వేరు. ఇప్పుడు స్వయంగా కమిషనర్లే ఎన్నికల విధానాలు, సాఫ్ట్‌వేర్ మార్పులపై అంతర్గతంగా అభ్యంతరం తెలుపుతున్నారు. నిర్ణయాలు చట్టబద్ధ అధికారాలతో జరుగుతున్నాయా లేదా అనే సంస్థాగత వివాదం నెలకొన్నది. టీఎన్ శేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పు స్పష్టం చేసినట్టు, ఎన్నికల సంఘంలో మెజారిటీ నిర్ణయాలు చెల్లుతాయి. భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అయితే ప్రతి నిర్ణయమూ చట్టబద్ధమైన అధికారం ద్వారా జరిగిందా, దానికి సంబంధించిన లిఖితపూర్వక మినిట్స్ ఉన్నాయా అనేదే అసలు ప్రశ్న. రాజకీయ ఆరోపణలు పక్కనపెట్టి, ఎన్నికల సంఘం విశ్వసనీయత నిలబడాలంటే ఐదు ప్రశ్నలకు లిఖితపూర్వక డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానాలు లభించాలి. వివాదాస్పదమైన పరిపాలనా, సాంకేతిక మార్పులకు అసలు అనుమతి ఇచ్చింది ఎవరు? ఏ చట్టం లేదా ఏ నిబంధన ప్రకారం ఆ మార్పులను అమలు చేశారు? పూర్తిస్థాయి త్రిసభ్య కమిషన్ ముందు ఈ ప్రతిపాదనలు ఉంచి చర్చించారా? వ్యతిరేకత వచ్చినప్పుడు చట్టబద్ధమైన మెజారిటీ లేదా ఏకగ్రీవ పద్ధతిని పాటిస్తూ రికార్డు నమోదు చేశారా? సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు, సెంట్రల్ డేటాబేస్ ద్వారా స్థానిక ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్‌వో) అధికారాలను అధిగమించారా? అనూప్ బరన్‌వాల్ కేసులో సుప్రీంకోర్టు సూచిం చిన త్రిసభ్య ప్యానెల్ (ప్రధాని, ప్రతిపక్ష నేత, సీజేఐ) స్థానంలో కేంద్రం తెచ్చిన 2023 చట్టం ద్వారా సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రి చేరారు. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్రతపై న్యాయపరమైన సందేహాలకు తావిచ్చింది.

గతంలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు పూర్తిగా స్థానిక అధికారుల పరిశీలన ఆధారంగా జరిగేవి. నేడు కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లు రావడంతో, క్షేత్రస్థాయి పరిశీలనను దాటి కేంద్ర సర్వర్‌లే కీలక నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయనే సాంకేతిక సవాళ్లు ముందుకు వచ్చాయి. కమిషన్ లోపల జరిగే చర్చలు గతంలో బయటకు వచ్చే వి కావు. అయితే ఇటీవలి దస్త్రాలు బహిర్గతం కావడంతో కమిషనర్ల మధ్య విధానపరమైన అసమ్మతి ఉన్నట్టు వెలుగుచూసింది. పాలక పక్షంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా మాట్లాడటం రాజకీయ విన్యాసమే తప్ప రాజ్యాంగ నైతికత కాదు. ఎన్నికల సంఘం ఏ ఒక్క రాజకీయ కూటమి పక్షాననో ఉండటం కాదు, రాజ్యాంగం వైపు నిలబడటమే భారత ప్రజాస్వామ్యానికి రక్ష.

### 2023 చట్టం వచ్చిన మార్పులు?

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కేంద్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్–2023 ఆమోదింపజేసింది. సుప్రీంకోర్టు ఏమంటే ఏమున్నది.. పాలకపక్షానికి మెజారిటీ ఉన్నది. చట్టం ప్రతులను ఎంపీలు చదివినా చదువకపోయినా చట్టం తయారవుతుంది. ప్ర ధాని నామినేట్ చేస్తే కేంద్రమంత్రి సరే అంటా రు. కమిటీలో ప్రతిపక్షనేత ఉన్నా లేకపోయినా, ఆ ఇద్దరి నిర్ణయాన్ని వద్దన్నా అనకపోయినా ని యామకాలు జరిగిపోతాయి. ప్రభుత్వానికి 2:1 నిష్పత్తిలో వీటో స్థాయి అధికారం లభిస్తుంది.

సుప్రీంకోర్టులో తాజా పిటిషన్లు వాదనలు కేంద్రం తీసుకొచ్చిన 2023 చట్టం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, స్వేచ్ఛాయుత–నిష్పాక్షిక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని పేర్కొంటూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్, డాక్టర్ జయ ఠాకూర్ తదితరులు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఎంపిక కమిటీ నుంచి సీజేఐని తొలగించి కేంద్ర మంత్రిని చేర్చడం ద్వారా కమిటీలో ప్రభుత్వం సంపూర్ణ ఆధిక్యత సంపాదించిందని, ప్రతిపక్ష నేత ఉనికి కేవలం నామమాత్రపు లాంఛనంగా మారిపోతుందని తెలిపారు. ఎన్నికల సంఘంపై కార్యనిర్వాహక వర్గానికి సంపూర్ణ నియంత్రణ దక్కడం వల్ల రాజ్యాంగ స్వతంత్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు.

పిటిషన్లను విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం భిన్నాభిప్రాయాలతో తీర్పు ఇచ్చింది. ఈసీ స్వతంత్రంగా ఉండటమే కాదు, స్వతంత్రంగా పనిచేస్తున్నట్టు ప్రజలకు కనిపించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా స్పష్టంచేశారు. అంపైర్‌ను ఎన్నుకోవడంలో ఒక పక్షానిదే పైచేయి ఉంటే, నిర్ణయాల విశ్వసనీయత దెబ్బతింటుందని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలు ఇప్పటికే స్థిరపడ్డాయని, ప్రస్తుత ధర్మాసనమే ఈ చట్టాన్ని సమీక్షించవచ్చని భావించారు. ఇక జస్టిస్ సతీష్ చంద్ర శర్మ తీర్పులో పార్లమెంటు చేసిన చట్టంపై రాజ్యాంగబద్ధమైన లోతైన ప్రశ్నలు ఉన్నందున, దీనిని విస్తృత రాజ్యాంగ ధర్మాసనం తేల్చాల్సి ఉన్నదని అభిప్రాయపడ్డారు.

### ప్రస్తుత పరిస్థితి ఏంది?

ద్విసభ్య ధర్మాసనంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, వివాదం మరింత జాప్యం కాకుండా ఉండేందుకు ఇద్దరు న్యాయమూర్తులు ఈ అంశాన్ని తగిన సంఖ్యాబలం కలిగిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం రాజ్యాంగబద్ధత, పార్లమెంటరీ అధికార పరిమితులు, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన తుది తీర్పు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణపై ఆధారపడి ఉన్నది.

# న్యూ కంజర్ భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

- చామన్‌పల్లిలో రీ-సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**లక్ష్మన్ చందా, అక్టోబర్ 7(మన మీ వార్త):**

లక్ష్మణచందా మండలం న్యూ కంజర్, చామన్‌పల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం పర్యటించి భూ సమస్యలు, రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించారు.

ముందుగా న్యూ కంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, గ్రామస్తులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో భూముల పట్టాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో గ్రామస్తుల సహకారం కీలకమని పేర్కొన్నారు. భూ సమస్యలపై గ్రామసభలు నిర్వహించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సమస్యను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భూముల పట్టాలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్తుల సమస్యలను పెండింగ్‌లో





ఉంచకుండా అధికారులు చొరవతో పరిష్కరించాలని ఆదేశించారు.

అనంతరం చామన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న కమతాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రీ-సర్వేలో పూర్తి పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే బృందం సిబ్బంది పర్యవేక్షణలో, సంబంధిత భూ కమతాల రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో వనజ, సర్పంచ్‌లు అయిట్ల లక్ష్మి సుదర్శన్,మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు ముత్యం, గంగారెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకా నగర్, అక్టోబర్ 7 ( మన మీ వార్త):**

చిలకనగర్ డివిజన్‌లోని ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 12లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం కాలనీ వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారుప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక





వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, శనిగరం తిరుమలేష్, ఫోటోల రాజు, పల్లె రాములు, బాబు, జనార్దన్, మధు నాయక్, నరేష్, శివరాం తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

-- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, వికసిత్ భారత్ ఉప్పల్ ఇంచార్జి గొరిగే కృష్ణ

**రామంతపూర్, అక్టోబర్ 7 ( మన మీ వార్త):**

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా విద్యార్థుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, దేశ నిర్మాణంలో ఆయన పాత్రపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రామంతపూర్ డివిజన్‌లోని వి.ఎం.హెచ్. స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, వికసిత్ భారత్ ఉప్పల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ గొరిగే కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా బండారు శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ, ఆలోచనా నైపుణ్యాలను వెలికితీసేందుకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు కళలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు





విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ కన్వీనర్ బాలచందర్, బండారు వెంకటరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా, వి.ఎం.హెచ్. స్కూల్ కరస్పాండెంట్ శీలం సోమశేఖర్ గౌడ్, స్కూల్ ఇన్‌చార్జ్ శివాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి

- గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' 'సేవా సంకల్ప్ అభియాన్' భారీ బైక్ ర్యాలీ

**వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 7 ( మన మీ వార్త):**

నరేంద్ర మోదీ ప్రజాప్రతినిధిగా (ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా) బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా 25 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' వెంకటరెడ్డి నగర్ డివిజన్ కన్వీనర్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ బైక్ ర్యాలీని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డి. గిరివర్ధన్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 'సేవా జ్యోతి యాత్ర'ను పురస్కరించుకుని, పవిత్ర సేవా జ్యోతిని వెలిగించి వెంకటరెడ్డి నగర్ బస్ స్టాండ్ వద్ద



ఘనంగా బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సేవా కార్యక్రమాలు, ప్రజల్లో



అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.'సేవా జ్యోతి యాత్ర'లో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ద్వారా సేవా భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు

- ఆర్ఐ నర్సింగ్ యాదవ్

**అక్టోబర్ 7 మన మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి :**





హల్ది పక్కనున్న భూ పట్టాదారులు తమ భూముల నుండి దారులు వేసి ఇసుకను తరలిస్తే ఆభూయజమానులపై వాల్టా చట్టం కింద కేసులు నమోదు తో పాటు దారి వేసిన భూమి పట్టా నంబర్లను సీజ్ చేస్తామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ హెచ్చరించారు. కొన్ని ఏళ్లుగా గ్రామ సమీపంలోని భూ పట్టా యజమాని విట్టల్ జగన్ తన పొలం నుండి హల్ది వాగులోకి దారి వేసి ట్రాక్టర్కు రూ 500 చొప్పున డబ్బులు వసూలు చేసి లక్షల్లో సొమ్ము చేసుకోవడంతో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక పాయింట్ వద్దకు వెళ్ళి ఆర్ ఐ అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు జెసిబి సహాయంతో దారిని తవ్వేసి ఇసుక తీయకుండా పెద్ద గొయ్యిని తొవ్వించారు.వెల్దుర్తి మండల కేంద్రానికి మొత్తం 65 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 40నిర్మాణాల పూర్తికాగా 25 ప్రారంభం కాలేదు. ఇదే అదునుగా భావించిన ఇసుక అక్రమార్కులు ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల పేరా ఇతర చోట్ల కుప్పలను ఏర్పాటు చేసి పెద్ద వాహనాలను నింపి విక్రయించుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకుకూడా ఇసుక కొరత ఉందని ఒక్కొక్క ట్రాక్టర్ కు దారికి 500 కూలీల కొరత ఉందని సాకు చూపి 3 వేల నుండి 35 వందల రూపాయలు వరకు దండుకున్నట్లు పలువురు ఆరోపించారు.ఇసుక అక్రమాలకు లక్షల్లో కాసులు కురిపించిన వ్యాపారానికి అధికారులు అడ్డుకట్ట వేశారు. మరోసారి ఇలానే వ్యవహరిస్తే పట్టా భూముల దారులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ పథకాలకు అవసరపడే ఇసుక ప్రభుత్వ దారులుగా ఏర్పాటు చేస్తామన్నారు.

## విచ్చలవిడిగా ఇసుక దందబకాసురులకు అండగా నిలుస్తున్న అధికారులు

- అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని
- సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లిమల్లేష్. డిమాండ్

**చిట్యాల అక్టోబర్ 07 మీ వార్త :**




ఇసుక బకాసురులకు అండగా నిలుస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టేకుమట్ల చిట్యాల మొగుళ్లపల్లి ఈ మూడు మండలాల్లో చలి వాగు ప్రవహిత గ్రామాల్లో ఉన్నటువంటి చలివాగులో ఇసుకను విపరీతంగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అసలే ఎండాకాలం కొట్టినట్టుగా ఎండలు కొడుతున్నాయి వర్షాలు లేవు ఆ చలి వాగులు నమ్ముకుని ఈ గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు వరి పొలాలువేసినారు పంట చేతికి వస్తుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు విచ్చలవిడిగా ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే అక్రమ ఇసుక దందాను అరికట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తా ఉన్నాం ఇసుక తీసుకెళ్తున్న వెహికల్స్ కు ఇన్సూరెన్స్ కాగితాలు డ్రైవర్ కు లైసెన్స్ ఇలాంటివి ఏమీ ఉండటం లేదు ఏదైనా ప్రమాదం జరిగిన దిక్కులేని వీరి నిర్లక్ష్యం పట్లప్రభుత్వ అధికారులు స్పందించిన దాఖలు కనబడడం లేదు తక్షణమే స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రామపంచాయతీ కోసం అని వెహికల్స్ యజమాన్యం దగ్గర ట్రిప్పుకు 200 తీసుకొని ఇసుక అక్రమార్కులకు సహకరిస్తున్నారు తక్షణమే స్పందించకపోతే ఆందోళన తప్పదని అన్నారు.

## అంగన్వాడి సెంటర్లో జాతీయ పోషణ మాసోత్సవ వేడుకలు

**చిట్యాల అక్టోబర్ 07 (మీవార్త) :**



చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి 2, 3 కేంద్రాలలో 9వ జాతీయ పోషణ మాసోత్సవ వేడుకలు అంగన్వాడి టీచర్లు ఉన్న భాగ్యలక్ష్మి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో ఆట పాట విద్య నేర్పడంతో పాటు పిల్లలు గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు బలవర్ధకమైన హారాన్ని మరియు చిక్కి ప్యాకెట్లను అందించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ కనకం సుజాత ఆయాలు వినోద సులోచన మహిళలు బాలింతలు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

## చుట్టుపక్కల కంపెనీలో నుండి వ్యర్థాలతో తప్పని తిప్పలు

-జాతీయ రహదారి పక్కనే వ్యర్థాలు కాల్చివేత పొగతో ప్రజలకు ఇబ్బందులు.

**మనోహరాబాద్ అక్టోబర్ 07 మన మీ వార్త ప్రతినిధి :**



మండల కేంద్రంలోని పరిశ్రమలలో నుండి జాతీయ రహదారి పక్కనే భారీగా వ్యర్థాలను మధ్యాహ్న సమయంలోకాల్చివేయడం కలకలం రేపుతోంది. పెద్ద ఎత్తున చెత్తను ఒకచోట చేర్చి నిప్పంటించడంతో దట్టమైన పొగ వ్యాపించి, అటుగా రైల్వే ట్రాక్ పక్కన మరియు జాతీయ రహదారి దగ్గరలో మంటలకు పొగ కమ్ముకోవడంతో వాహనదారులు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. జాతీయ రహదారి పక్కనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రమాదాలకు అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బహిరంగంగా వ్యర్థాల దహనంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భార్షపేట్‌లో దెబ్బతిన్న రోడ్లకు సీసీ రోడ్ల నిర్మాణానికి కొలతలు...

- రెండు అడుగుల వరకు నీరు నిలిచే సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు

**యాప్రల్ , అక్టోబర్ 7 (వార్త ప్రతినిధి) :**



**యాప్రల్ డివిజన్-కౌకూర్:** భార్షపేట్ ప్రాంతంలో చాలాకాలంగా దెబ్బతిన్న రోడ్లు, వర్షం కురిసిన సమయంలో రెండు అడుగుల వరకు నీరు నిలిచిపోయే సమస్యతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం దిశగా మరో ముందడుగు పడింది.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో, తుడిమెళ్ల మల్లికార్జున్, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఌ సామాజిక కార్యకర్త ఆధ్వర్యంలో ఈరోజు భార్షపేట్ ప్రాంతంలోని దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి, సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలు తీసుకోవడం జరిగింది.

వర్షాకాలంలో రోడ్లపై రెండు అడుగుల వరకు నీరు నిలిచిపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన కొలతలు తీసుకుని ఎస్టిమేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి కొలతలు తీసుకోవడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలోని రోడ్ల సమస్యతో పాటు నీటి నిల్వ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వీవీజ యాప్రల్ డివిజన్ ఇంజినీరింగ్ విభాగం సూపర్‌వైజర్ చంద్రశేఖర్ గారు, కాంగ్రెస్ నాయకులు శివరాజ్, అల్లి మల్లేష్, అబ్దుల్ సలాం, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరిత ఎన్‌క్లేవ్‌లో చోరీ: రూ. 6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు మాయం - బంధువుపై అనుమానంతో పోలీస్ కేస్

జవహర్ నగర్ , అక్టోబర్ 7 (వార్త ప్రతినిధి) :



ఇంట్లో భద్రపరిచిన రూ. 6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు మాయమైన సంఘటన జమ్మిగడ్డలోని హరిత ఎన్‌క్లేవ్‌లో వెలుగుచూసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఘటన వివరాలు:**

జమ్మిగడ్డ మసీదు ఎదురుగా ఉన్న వాసవి గోల్డ్ అపార్ట్‌మెంట్స్ (ఫ్లాట్ నం. 301) నివాసి అయిన అడ్డగట్ల స్వప్న (42) గత ఆగస్టు 21న వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తన బంగారు ఆభరణాలను ధరించారు. పూజ అనంతరం వాటిని మాస్టర్ బెడ్‌రూమ్‌లోని డ్రాయర్ లాకర్ బాక్స్‌లో భద్రపరిచారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 21న రాత్రి తన ఏటీఎం కార్డ్ కోసం వెతుకుతుండగా లాకర్ బాక్స్ తాళం చెవి కనిపించలేదు. అనుమానంతో అదనపు (డూప్లికేట్) తాళం చెవితో లాకర్‌ను తెరిచి చూడగా, అందులోని ఆభరణాలు మాయమైనట్లు గుర్తించారు.

**అనుమానితురాలిపై ఫిర్యాదు:**

సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కుటుంబ, స్థల వివాదాల చర్చల నిమిత్తం బొమ్మ అమరేందర్, ఆయన భార్య బొమ్మ ప్రవళిక తమ ఇంటికి వచ్చారని ఫిర్యాదుదారు తెలిపారు. ఆ సమయంలో ప్రవళిక మాస్టర్ బెడ్‌రూమ్‌లోకి 2 నుంచి 3 సార్లు వెళ్లి వచ్చిందని, ఆమెపైనే తమకు అనుమానం ఉందని బాధితురాలు పేర్కొన్నారు.

**పోయిన ఆభరణాల వివరాలు:**

చోరీకి గురైన నగల్లో అన్‌కట్ డైమండ్ నెక్లెస్ విత్ ఇయర్ రింగ్స్, గుండ్లమాల లాంగ్ నెక్లెస్, బంగారు గొలుసు మరియు లక్ష్మీ లాకెట్‌తో ఉన్న నల్లపూసలు, చాంద్‌బాలి చెవి దిద్దులు, గ్రీన్ స్టోన్ చెవి దిద్దులు, లక్ష్మీ కాసులపేరు సెట్, రెండు జతల చిన్న బంగారు చెవి దిద్దులు ఉన్నాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ. 6,00,000 వర్తిస్తుందని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, అనుమానితురాలిని విచారిస్తూ కనిపించకుండా పోయిన ఆభరణాల రికవరీకి చర్యలు చేపట్టారు.

## గంజాయి మత్తులో 8 మందినీ జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు

మీ వార్త / కుత్బుల్లాపూర్ :




గంజాయి సేవిస్తూ మత్తులో ఉన్న ఎనిమిది మందిని జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై నిఘా పెంచిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేశారు.

అరెస్టైన ఎనిమిది మందిపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసులు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి నిల్వ, రవాణా, సరఫరా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. డ్రగ్స్‌కు నో చెప్పి సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## నియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా

- రాష్ట్ర కాంగ్రెస్ నేత చిట్కుల మహిపాల్ రెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 07 మన మీ వార్త ప్రతినిధి :





మండల పరిధిలోని శుభం గార్డెన్ లో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతం సమావేశంలో మహిపాల్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మా తండ్రి రామ్ రెడ్డి సర్పంచ్ గా ఉన్న సమయంలో నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తు పార్టీకి వెన్నుదన్నుగా నిలవడం జరిగిందంటు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత చిటుకుల మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తూప్రాన్, మనోహరాబాద్, మండలంలోని గ్రామాల కాంగ్రెస్ నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు నేతృత్వంలో ఎన్నుకోవడం జరిగిందని ఇందులో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ నేత విశ్వరాజ్, అధికార ప్రతినిధి సత్యనారాయణ,మున్సిపల్ అధ్యక్షులు గరిగి నర్సింగరావు, దోమలపల్లి కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాష, అనిల్ రెడ్డి, ఎండి అఫ్సర్, చిట్టిమిల్ల అనిల్, ఉమర్,జిల్లా ఎస్సీ సెల్ మహేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడ్చల్ రామస్వామి,నాగులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి నవ్య నాగరాజు, సర్పంచ్ రాము, పెద్దింటి చంద్రయ్య కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో మంజూరైన అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలి

- ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు కాంగ్రెస్ నేతల వినతి

బీరప్ప గడ్డ, అక్టోబర్ 7 ( మన మీ వార్త):



బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని, ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి, టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించాలని కోరుతూ బుధవారం బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి , చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్ ను కలిసి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో ప్రజల అవసరాల దృష్ట్యా పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, అయితే కొన్ని పనులకు ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తికాలేదని తెలిపారు.



మంజూరైన పనులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే టెండర్లు పిలిచి, టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజు, చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్, చందు, శివ, రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్

చిట్యాల అక్టోబర్ 07 మీ వార్త:



చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పలువురు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.వారంతా బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపగాని స్వామి, నాయకులు కంచర్ల శ్రీనివాస్, గోలకొండ విజేందర్, బిఆర్ఎస్ పార్టీమాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపాధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగాని శివరాములు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు ఎలగొండ శంకర్, చెన్నమల్ల మొగిలి, బీసీ సెల్ నాయకులు ఆరెల్లి సంతోష్, అనుముల రవి, గజ్జి నరేష్, తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలుకుతూ సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీకి, పటిష్టంగా పునాదులు వేయాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ లో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుట్ల తిరుపతి .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్,మాజీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు గజ్జి రవి, సర్పంచ్ జన్నే సురేష్, వార్డు సభ్యుడు కంచు బిక్షపతి, యూత్ అధ్యక్షుడు కంచర్ల రాంబాబు, మురహరి బాను చందర్, చేన్న నిశాంత్, బాలుగ నీలేష్, గోపగాని వెంకటేశ్వర్లు, గోపగాని శివ, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, గోనె కొమురయ్య, గోలకొండ పైడయ్య, నాయకులు, కోర్రీ అశోక్, అంగడి రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

## రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు.

మన మీ వార్త ప్రతినిధి అక్టోబర్ 07:

ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు అన్నారు.ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగా ఖండించారు.బుధవారం సందమల్ల బాబు మీడియాతో మాట్లాడుతూ "ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం.ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహాలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదు" అని బాబు అన్నారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరం.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు.జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని బాబు అన్నారు.



ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని బాబు అన్నారు. "రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరు.దేశ ప్రజల గొంతుకను కూడా అణచివేయ లేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం



కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని సందమల్ల బాబు డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. "దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు బలంగా ఉండాలి. ఓటు హక్కు బలంగా ఉండాలంటే ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలి. ఈ మూడు అంశాల్లో ఎక్కడైనా అనుమానం తలెత్తితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది.అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుంది" అని సందమల్ల బాబు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలి :
- జిడబ్ల్యూఎంసి  కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



**జిడబ్ల్యూఎంసి, అక్టోబర్ 7:**అక్టోబర్ 10వ తేదీ నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, గతంలో మాదిరిగానే నగరంలోని ఆయా ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు  పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసి  కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.

బుధవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఉత్సవాల ఏర్పాట్లపై కమిషనర్ వెంకన్న సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఎం సి పరిధిలోని 66 డివిజన్లలో బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఈ నెల 18న బతుకమ్మ, 20న దసరా పండుగల వేడుకలు జరిగే పద్మాక్షి, భద్రకాళి, వేయి స్తంభాల గుడి, గుండుచెరువు, బంధం చెరువు, పెద్దచెరువు, హసన్‌పర్తి, ఉర్స్ గుట్ట  రంగసాయిపేట, శివనగర్, తోట మైదాన్, చిన్నవడ్డేపల్లి, కాశిబుగ్గ తదితర ప్రాంతాల్లో
తదితర ప్రాంతాల్లో ప్రజల రద్దీకి అనుగుణంగా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫాగింగ్, శానిటేషన్ స్ప్రేయింగ్ చేపట్టడంతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. సద్దుల బతుకమ్మ రోజున నిమజ్జన ప్రాంతాల్లో అదనపు పారిశుద్ధ్య సిబ్బందితో పూలు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.
వీధి దీపాల మరమ్మతులు, హైమాస్ట్ లైట్లు, పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి, పద్మాక్షి, వేయి స్తంభాల గుడి, రంగసాయిపేట, శివనగర్, తోట మైదాన్, చిన్నవడ్డేపల్లి, కాశిబుగ్గ తదితర పరిసరాల్లో అదనపు వెలుగులు కల్పించాలని సూచించారు.

భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, పార్కింగ్ వసతులు కల్పించాలని, అవసరమైన చోట గ్రావెల్, మట్టి ఫిల్లింగ్ చేసి పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేయాలని అన్నారు.

ఉత్సవాల ప్రారంభానికి ముందే 'గుర్రపు డెక్క తొలగించి  ప్రధాన ప్రాంతాలన్నింటినీ పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కమిషనర్ స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ఉత్సవ వాతావరణం కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, డీఎఫ్ఓ శంకర్‌లింగం, ఎస్ఎఫ్ఓ రాజేశ్వరరావు, ఈఈలు రవికుమార్, సంజయ్‌కుమార్, మహేందర్, ఎంటమాలజిస్ట్ రజని తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక సమీక్షా సమావేశం మరియు శిక్షణా కార్యక్రమం

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



మహబూబాబాద్, అక్టోబర్.07 జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం కేంద్ర పరిశీలకులు డాక్టర్ భాగ్యజ్యోతి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, తెలంగాణ రాష్ట్ర లెప్రసీ ఆఫీసర్



డాక్టర్ రాజు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో  సమీక్షా సమావేశం మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ అనిత మరియు సిబ్బందితో జిల్లాలో కుష్టు వ్యాధి గుర్తింపు, చికిత్స, నివారణ మరియు నిర్మూలన కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.
అనంతరం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో పాటు =దీూఖ వైద్యాధికారులు మరియు వారి సిబ్బందికి కుష్టు వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, చర్మంపై కనిపించే అనుమానిత మచ్చలను పరిశీలించడం, అనుమానిత కేసులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించడం మరియు అవసరమైన చికిత్స అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రత్యేకంగా 5--18 సంవత్సరాల వయస్సు గల పాఠశాల విద్యార్థుల్లో కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించి, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని =దీూఖ సిబ్బందికి సూచించారు. అవసరమైన సందర్భాల్లో పిల్లల కుటుంబ సభ్యులను కూడా పరీక్షించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని తెలిపారు.
కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి స్థాయిలో చికిత్స అందించడం ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని డాక్టర్ జాన్ బాబు మరియు డాక్టర్ భాగ్యజ్యోతి తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి కేసులను సమర్థవంతంగా గుర్తించి, చికిత్స అందిస్తూ మహబూబాబాద్ జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా కొనసాగించేందుకు అన్ని స్థాయిల ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ప్రజల్లో కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడంతో పాటు, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అవసరమైన వైద్య మరియు ఆరోగ్య సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.
ఈ శిక్షణలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా మాంగల్య మహా ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభం

- వేలాది డిజైన్ల చీరలు.. ఆకట్టుకుంటున్న వస్త్రాల కలెక్షన్
- ప్రారంభించిన ప్రముఖ యాంకర్, నటి రష్మి గౌతమి

మీ వార్త / కుత్బుల్లాపూర్ :





నిజాంపేట్‌లోని కొలను రాఘవరెడ్డి గార్డెన్‌లో మాంగల్య మహా ఎగ్జిబిషన్ సేల్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ యాంకర్, నటి రష్మి గౌతమి ముఖ్య అతిథిగా హాజరై ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరం రష్మి గౌతమి మాట్లాడుతూ నిజాంపేట్ ప్రాంత ప్రజలకు దసరా, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగల నేపథ్యంలో మహిళలను ఆకట్టుకునేలా మాంగల్య సంస్థ భారీ స్థాయిలో చీరలు, వస్త్రాల కలెక్షన్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

మహిళల మనసు దోచేలా వేలాది రకాల డిజైన్లు, విభిన్న రంగులు, ఆధునిక మోడళ్లతో చీరలు ఎగ్జిబిషన్‌లో కొలువుదీరాయని రష్మి గౌతమి తెలిపారు. సాధారణ మార్కెట్ ధరలతో పోలిస్తే తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. పండుగల సమయంలో కుటుంబ సభ్యులకు అవసరమైన వస్త్రాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా చీరలతో పాటు పురుషులు, చిన్నారుల కోసం కూడా వివిధ రకాల వస్త్రాలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వయసుల వారికి, వివిధ అభిరుచులకు అనుగుణంగా విస్తృత శ్రేణి కలెక్షన్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

పండుగల సందర్భంగా షాపింగ్ చేయాలనుకునే వారికి మాంగల్య మహా ఎగ్జిబిషన్ సేల్ మంచి అవకాశంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల సమీక్షా సమావేశం.

-మండలంలో 17 గ్రామాల సర్పంచులు ఉండగా 9 మంది హాజరు కాగా 8 మంది హాజరు కాలేదని ఎంపీడీవో తెలిపారు.

మనోహరాబాద్ అక్టోబర్ 07 మన మీ వార్త ప్రతినిధి :





డి ఎల్ పి ఓ ఎంపీడీవో ఎంపీవో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు మండలంలో 17 గ్రామాలు ఉండగా 9 గ్రామాల సర్పంచులు హాజరయ్యారు . ముఖ్యంగా వ్యవసాయదారులకు కరెంటు కోతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎల్ నినో స్వభావంతో ఎండలు తీవ్రం కావడంతో వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింద న్నారు. రైతులకు వరి వేయొద్దని పలుమార్లు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించిన వినకుండా వరివేసి ఎండకు ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నారని వ్యవసాయ అధికారి తెలిపారు. కొనాయపల్లి సర్పంచ్ మన్నే కళ్యాణ్ మాట్లాడుతు ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు ఆయన ఒక్కడే ప్రశ్నించారు ప్రతి సమస్యపై అధికారులు సమాధానం తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని నిలదీశారు, ఎండలు ఎక్కువగా ఉండడంతో ఈ సంవత్సరం మిషన్ భగీరథ మంచినీ నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని మిషన్ భగీరథ అధికారిని తెలిపారు.  ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మొదటి విడత కొన్ని గ్రామాలలో పూర్తికాగా మరికొన్ని గ్రామాలలో సగం వరకు పనులు ఆగాయని అలాగే రెండో విడత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు అలాగే మల మూత్ర విసర్జనశాలలు లేని ఇంటికి నిర్మించుకునే అవకాశం ఉన్నందున వివిధ గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. వివిధ శాఖల్లో అధికారులు నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లు కనబడుతుందని గ్రామాల సర్పంచులు తెలిపారు. ప్రతి ఒక్కశాఖ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచన ప్రాయంగా తెలిపారు. ఇందులో వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోషణ మాసం సెప్టెంబర్ 09 అక్టోబర్ 8 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మండల అధికారుల సమక్షంలో జ్యోతి వెలిగించి అంగన్వాడీ కేంద్రాల సభ్యురాలు పోషక విలువలు ఉన్న ఆకుకూరలతో పాటు వివిధ రకాల పోషకాల పండ్లు మునగ ఆకులలో ఎన్నో రకాల విటమిన్లు ఉన్నాయని తెలిపారు పోషణ మాసం సందర్భంగా అధికారులతో పాటు సర్పంచులతో ప్రమాణం చేయించారు.

# హనుమకొండ :బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :






జిల్లాలో  బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేయాలని  వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 10వ తేదీ నుండి 21 వరకు జరగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సంబందించి వివిధ శాఖల ఆధ్వర్యంలో  చేపట్టే ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ,   ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీక్షించారు.
ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ పండుగకు సంబంధిత అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటే అన్నీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవచ్చన్నారు. అధికారులు సమన్వయంతో బాధ్యతయుతంగా విధులని నిర్వర్తించి బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.
గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, దేవాదాయ శాఖ, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.... ఎంగిలి పూల బతుకమ్మ వేయి స్తంభాల గుడిలో.. అలాగే సద్దుల బతుకమ్మ వేడుకలు పద్మాక్షమ్మ ఆలయంలో జరుగుతాయాన్నారు. సంబంధిత అధికారులు  అప్పగించిన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించి ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా చూడాలన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలు జరిగే ప్రదేశాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని  సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు.

ఈ సమావేశంలో భద్రకాళి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల గురించిన వివరాలను ప్రధానార్చకులు భద్రకాళి శేషు వివరించగా, వేయి స్తంభాల గుడి, పద్మాక్షమ్మ దేవాలయాలలో జరగనున్న బతుకమ్మ ఉత్సవాలను గురించి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, శంకర్ శర్మ అర్చకులు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత , గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న , జడ్పీ సీఈఓ శేషాద్రి, డిఆర్డీవో మేన శ్రీను, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు వెంకన్న , వెంకటేష్ , దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, వివిధ శాఖల అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## తరచూ తెగిపడుతున్న విద్యుత్ వైర్లు

- లోవోల్టేజీ సమస్యతో కొంచెం ఉన్న ప్రమాదం
-అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆవేదన

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్(7) :





లోవోల్టేజీ సమస్య కారణంగా విద్యుత్ ఎల్‌టీ వైర్లు తరచూ తెగిపడుతూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చెన్నాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గ్రామంలో సింగిరెడ్డి ఇంటి ముందర విద్యుత్ వైరు తెగిపడి  పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

విద్యుత్ వైరు తెగిపడటంతో మంటలు రావడంతో స్థానికులు అప్రమత్తమై ప్రమాదాన్ని తప్పించారు.ఇదే గ్రామంలో ఏడాది క్రితం విద్యుత్ వైరు తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగినప్పటికీ, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు.
తరచూ వైర్లు తెగిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ వైర్లు ఇళ్లకు సమీపంలో ఉండటంతో చిన్నపిల్లలు,వృద్ధులు బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడంతో పాటు తరచూ తెగిపడుతున్న ఎల్‌టీ వైర్లను పరిశీలించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ప్రజాసేవలో ప్రధాని మోడీ గారి పాతికేళ్ల ప్రస్థానం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మైలురాయి:- బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి.

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:

వరంగల్ చౌరస్తాలో ఘనంగా 'వికసిత్ సంకల్ప సభ'
-- సేవా జ్యోతి కలశయాత్రను ప్రారంభించిన లిబీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.
-వికసిత భారత్ లక్ష్యంగా సాగుతున్న మోదీ ప్రస్థానం.
-భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి గారి అధ్యక్షతన వరంగల్ చౌరస్తాలో బుధవారం "వికసిత్ సంకల్ప సభ" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.
-ప్రభుత్వాధినేతగా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకోవడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక అరుదైన, అద్భుతమైన మైలురాయి అని నాయకులని, పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ప్రధాని మోడీ గారి పాలన ప్రపంచ దేశాలకే దిక్సూచిగా మారిందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్' గా మార్చేందుకు ప్రధాని చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.
-దేశ రాజధాని ఢిల్లీ నుంచి ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశ ప్రజలను, బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు తరలివచ్చిన ప్రజలు మరియు కార్యకర్తలు స్క్రీన్‌లపై వీక్షించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు, జిల్లా ఇన్‌చార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు గార్లు హాజరయ్యారు.
-ప్రధాని మోడీ గారి ప్రసంగం దేశాభివృద్ధికి, వికసిత భారత్ నిర్మాణానికి దిక్సూచిలా నిలిచిందని, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.
-ప్రధాని ప్రసంగం అనంతరం, సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ చౌరస్తాలో "సేవా జ్యోతి కలశయాత్ర"ను నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ యాత్ర వరంగల్ చౌరస్తా నుండి కొత్తవాడ వరకు కార్యకర్తల నినాదాలు, దేశభక్తి స్ఫూర్తితో ఉత్సాహంగా సాగింది.
-జకోటియ కాంప్లెక్స్ ఎదురుగా గల జంక్షన్‌కు చేరుకున్న అనంతరం జాతీయ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం సేవకు ప్రతీకగా






తీసుకొచ్చిన సేవా జ్యోతిని ఆ జంక్షన్ వద్ద ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సదరు కూడలికి బీజేపీ శ్రేణులు "వికసిత్ సేవా జ్యోతి జంక్షన్" అని నామకరణం చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, సేవా జ్యోతి రాష్ట్ర కో కన్వీనర్ సిద్ధం నరేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్రగోల్ల భరత్ వీర్, కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్ మరియు జిల్లా పదాధికారులు వివిధ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్యకర్తలు, మహిళలు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# హనుమకొండ రోడ్డు ప్రమాదాల, మరణాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక

- రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా డిజిపి సి. వి. ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్
- తెలంగాణలో అధిక ప్రమాదాలున్న 7 జిల్లాలపై ప్రత్యేక దృష్టి
- రోడ్డు ప్రమాదాలపై 'జీరో ఫాటాలిటీ' లక్ష్యం
- ప్రమాదాల నివారణకు '4ఈ' అస్త్రం
- e-DAR లో ప్రమాదాల సమగ్ర నమోదు

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను ాదాలు చోటుచేసుకుంటున్న 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా తెలంగాణలో ఏడు జిల్లాలను ఎంపిక చేశారు. ఆయా జిల్లాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి, మరణాలను తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు.
ఈ అంశంపై డీజీపీ సీవీ ఆనంద్ , రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి సంయుక్తంగా
బుధవారం డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో సేఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంపిక చేసిన ఏడు జిల్లాల కలెక్టర్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు, సంబంధిత యూనిట్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఇతర అధికారులు పాల్గొన్నారు ప్రమాద స్థలాలపై సమగ్ర విశ్లేషణ ప్రతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలు, ఏ సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్న అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని మార్గదర్శక్ పోర్టల్, డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని



డీజీపీ సూచించారు. అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.దేశంలో ఏటా 1.75 లక్షల మంది మృతి
దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఏటా సుమారు 1.75 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో ఏటా సుమారు 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల మరణాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో ఉందన్నారు.
ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనికి సంబంధించి త్వరలో జీవో వెలువడుతుందని వెల్లడించారు.
తెలంగాణలో ఏడు జిల్లాల్లో 48 కీలక రోడ్డు ప్రమాద కారిడార్లు
రాష్ట్రంలో రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించే లక్ష్యంతో తెలంగాణలోని ఏడు జిల్లాల్లో ప్రత్యేక జిల్లా రోడ్డు భద్రతా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. సేఫ్‌లైఫ్ ఫౌండేషన్ రూపొందించిన ఈ ప్రణాళికల్లో 2024, 2025 వణాూ= గణాంకాల ఆధారంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో 48 కీలక ప్రమాద కారిడార్లు, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మరణాలు నమోదైన 230 ప్రాధాన్య-1 ప్రాంతాలు, 220 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 183



కీలక పాదచారుల ప్రమాద ప్రాంతాలను గుర్తించారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 14 కీలక కారిడార్లు, రంగారెడ్డిలో 98 ప్రాధాన్య ప్రమాద ప్రాంతాలు, 99 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 66 పాదచారుల ప్రమాద ప్రాంతాలు ఉన్నట్లు కార్యాచరణ ప్రణాళిక వెల్లడించింది. ఈ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.
ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలు, సమయాలు, రహదారి నిర్మాణం, ఇంజినీరింగ్ లోపాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.
4ఈ' విధానంతో ప్రమాదాల కట్టడి రోడ్డు ప్రమాదాల నివారణలో '4ఈ' విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు. ఇందులో ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.
ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రమాదాలకు కారణమయ్యే రహదారి లోపాలను గుర్తించి సరిదిద్దాలని సూచించారు.
'ఈ-డార్' (వ-ణాూ=)లో ప్రమాదాల నమోదు
రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ ఎలక్ట్రానిక్ డిజిటల్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈ-డార్) నమోదు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. మార్గదర్శక్ పోర్టల్‌లో ప్రమాదాలు, గాయపడిన వారి వివరాలు తదితర...

# హన్మకొండ :వారం రోజుల నుండి అన్నీ విద్యా సంస్థ లలో క్లీన్ అండ్ గ్రీనింగ్ పనులు

- పారిశుద్ధ పనులను చేపట్టిన అధికారులు
- ప్రతీ పాఠశాల, గురుకులాలు పచ్చదనం,పరిశుభ్రంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని ... జిల్లా లో అన్నీ పాఠశాలలు, కళాశాల లు పచ్చదనం, పరిశుభ్రం గా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు
జిల్లా లోని అన్నీ సంక్షేమ, గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో ఎలాంటి చెత్త చెదారం, పిచ్చి మొక్కలు లేకుండా చేయాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు గత వారం రోజుల నుండి అన్నీ సంక్షేమ శాఖల అధికారులు, స్పెషల్ అధికారులు వారి పరిధిలో గల సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాల లలో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు
విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు....వారి ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని...స్వచ్ఛమైన, సురక్షితమైన వాతావరణన్ని కూడా అందించాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు
పాఠశాలల పరిసరాల్లో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారం తొలగించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు విద్యార్థులు నివసించే డార్మిటరీ గదులు, చదువుకునే తరగతి గదులు, కిచెన్ రూమ్ లు,టాయిలెట్లు, బాత్రూమ్‌లని ఇలా అన్ని పరిశుభ్రంగా ఉండేలా




అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు గురుకులాల్లో,పాఠశాలల్లో ఇలాంటి పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా విద్యార్థులు సీజనల్ వ్యాధుల (డెంగ్యూ, మలేరియా) బారిన పడకుండా ఆరోగ్యంగా విద్యాభ్యాసం కొనసాగించగలుగుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .







## గోల్డెన్ ఓక్ స్కూల్‌కు ప్రతిష్ఠాత్మక డైనమిక్ స్కూల్ అవార్డు

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

హైదరాబాద్‌లో నేడు ఎడ్యుకేషన్ టుడే ఆధ్వర్యంలో నిర్వహించినSouth India's Education Summit లో హనుమకొండకు చెందిన గోల్డెన్ ఓక్ స్కూల్ ప్రతిష్ఠాత్మక Dynamic School Award ను అందుకుంది.




విద్యా రంగంలో పాఠశాల అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని పాఠశాల తరపున చైర్మన్ గంట రవికుమార్ , ప్రిన్సిపాల్ శ్రీమతి దీప్తి బసాని గారు స్వీకరించారు.
ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందని చైర్మన్ శ్రీ గంట రవికుమార్ గారు తెలిపారు.

## బాధితురాలికి బాల్య మిత్రుల ఆర్థిక భరోసాస్నేహితురాలికి బాల్య మిత్రుల చేయూత

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:

**వర్ధన్నపేట అక్టోబర్ 7:**
మండలంలోని నల్లబెల్లి గ్రామంలో బిర్రు నర్సయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. సమాచారం అందుకున్న నర్సయ్య మూడో కూతురు సునీత చిన్ననాటి బాల్య మిత్రులు 1988-89 పదవ తరగతి విద్యార్థుల సేవ నిధి మిత్రబృందం బుధవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి చిన్ననాటి క్లాస్మేట్ బాల్య స్నేహితురాలు సునీతను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నర్సయ్య మృతి గల కారణాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి స్నేహితురాలు నిస్సహాయ స్థితిలో ఉన్న ఆర్థిక పరిస్థితులకు చెల్లించి పోయిన సేవా నిధి మిత్రబృందం సభ్యులు ?10000 ఆర్థిక సహాయాన్ని సునీతకు అందజేసి బాల్య మిత్రురాలికి ఆర్థిక భరోసాలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నల్లబెల్లి 1988-89 పూర్వ విద్యార్థుల సేవా నిధి మిత్రబృందం ప్రతినిధులు గోలి కొమురయ్య గజ్జల శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్ ముత్యం సంపత్ బిర్రు గోపాల్ వర్కాల సుధాకర్ మాలో సుందర్ తంగేళ్ల యాదగిరి చిరునోముల కృష్ణ బిర్రు పూలమ్మ ఎండి అబ్దుల్ నబీ వివో ఏ బిర్రు దయాకర్ మాజీ వార్డ్ మెంబర్ బిర్రు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పవన్ గుప్తా

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (7):

మండల పరిధిలోని గంగాయపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు ఒగ్గు రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ తాటి పవన్‌కుమార్ గుప్తా తన వంతుగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



రమేష్ మృతి పట్ల గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావెల్లి సాయిలు,వార్డు సభ్యులు ఎండీ హుస్సేన్, బామనే మల్లేశ్,గ్రామ పెద్దలు బందెల రాజలింగం, మన్నె లక్ష్మీనారాయణ, కుమ్మరి శివమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

హసన్ పర్తి లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని వసతులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం పరిశీలించారు.
పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సీసీ కెమెరాల





పనితీరు, కిచెన్ షెడ్, కిచెన్ గార్డెన్ లో పెంచుతున్న మొక్కలు, పాఠశాల పై సమావేశాలు, యోగ శిక్షణకు ఏర్పాటు చేసిన షెడ్డును కలెక్టర్ పరిశీలించారు.
వాటికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమా దేవి వివరించారు.
అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో అనేక సదుపాయాలను కల్పిస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఈవో ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో సుమన వాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుంటలో మునిగి వ్యక్తి మృతి

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (7):**



బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దొంతి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబీకులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దొంతి గ్రామానికి చెందిన పేరక సత్యనారాయణ (62) బుధవారం ఉదయం పొలం వద్దకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరాడు. అనంతరం సమీపంలోని బతుకమ్మ కుంట వద్ద బహిర్భూమికి వెళ్లి కడుక్కోవడానికి నీటిలోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. కొద్దిసేపటి తర్వాత కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో స్థానికుల సహాయంతో కుంటలో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో



**మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

బుధవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ అపెక్స్ కమిటీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ వివిధ అభివృద్ధి పథకాలు, నిధుల వినియోగం, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలు, పురోగతి తదితర అంశాలపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సతేంద్ర సింగ్ మునిసిపల్ కమిషనర్లతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్యంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనల సమర్పణ, నిధుల వినియోగం, అమలు స్థితిగతులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం నుండి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారీ, టెండర్ ప్రక్రియ, ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిధుల వినియోగం, తదుపరి కార్యాచరణ తదితర అంశాలను కేంద్ర అధికారులకు వివరించారు. ప్రాజెక్టును నిర్దేశిత విధానాల ప్రకారం ముందుకు తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. వరంగల్ నగరంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర మురుగునీటి పారుదల వ్యవస్థను అభివృద్ధి చేయడంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమని, ప్రాజెక్టు అమలుతో నగర పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ రంజిత్, జీడబ్ల్యూఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డీఈ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట-1 గనిలో భద్రతా చర్యల పరిశీలన

**కాసిపేట, అక్టోబరు 7: (మన మీ వార్త మండల ప్రతినిధి)**



కాసిపేట-1 గనిని బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్ రఘుకుమార్ బుధవారం సందర్శించారు. గనిలోని 3 సీమ్ 13 డిస్ట్రిక్ట్‌ను పరిశీలించి అక్కడ కొనసాగుతున్న పనులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గనిలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గనిలో విధులు నిర్వహించే ఉద్యోగులు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా భద్రతాధికారి వేముల మురళి, గని మేనేజర్ సతీష్, భద్రతాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిగా ముత్యం గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక..



**తూప్రాన్ / మనోహరాబాద్ అక్టోబర్ 07 మన మీ వార్త ప్రతినిధి.**

తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా చింతకింది ముత్యం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత చిట్కుల మహిపాల్ రెడ్డి గతంలో ముత్యం గౌడ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తిస్తూ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి నాకు ఇచ్చిన ఈ పదవిని సొంత లాభాపేక్ష చూసుకోకుండా పార్టీ కార్య కలాపాలలో తూచా తప్పకుండా పాల్గొంటూ పార్టీ బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో పిసిసి సీనియర్ నేత బండారి శ్రీకాంత్ రావ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బి వెంకట్ గౌడ్, భుజరు మహేష్ గౌడ్, బంజే శ్రీకాంత్, భాగి శ్రీను, సొల్లుగారి రవి, కే హరి, మన్నె ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి భారీగా నిధులు

- కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.3.80 కోట్లు
- పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.50 కోట్లు
- హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.85 లక్షలు

**మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**



హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల వినియోగానికి దేవాదాయ శాఖ పరిపాలనా అనుమతులు జారీ చేసింది. కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.3.80 కోట్లు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.3,80,33,750ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ నిధులతో 5 అంతస్తుల రాజగోపురం, ప్రాకార మండపం/బౌండరీ వాల్, దక్షిణ మరియు పశ్చిమ వైపులా 3 అంతస్తుల రాజగోపురాలు, కార్యాలయ భవనం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. 5 అంతస్తుల రాజగోపురం – రూ.65 లక్షలు ప్రాకార మండపం/బౌండరీ వాల్ – రూ.1.06 కోట్లు, దక్షిణ వైపు 3 అంతస్తుల రాజగోపురం – రూ.35 లక్షలు, పశ్చిమ వైపు 3 అంతస్తుల రాజగోపురం – రూ.35 లక్షలు కార్యాలయ భవనం – రూ.1.04 కోట్లు, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం – రూ.17 లక్షలు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం – రూ.17 లక్షలు

అలాగే పనుల అమలుకు అవసరమైన నిధుల కోసం దేవస్థానం వద్ద ఉన్న 9 ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఖీణ=ం) నుంచి గరిష్టంగా రూ.3,85,29,060 వరకు ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయానికి రూ.1.50 కోట్లు, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.1.50 కోట్ల నిధుల వినియోగానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఈ నిధులతో 5 అంతస్తుల రాజగోపురం నిర్మాణంలో మిగిలిన పనులకు రూ.50 లక్షలు, ఆలయం చుట్టూ ప్రాకార మండపం నిర్మాణానికి రూ.1 కోటి ఖర్చు చేయనున్నారు. ఆలయం వద్ద ఉన్న 5 ఖీణ=ల నుంచి అవసరమైన మేరకు గరిష్టంగా రూ.1.50 కోట్లను ఉపసంహరించుకుని ఆమోదించిన అభివృద్ధి పనులకు వినియోగించేందుకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.85 లక్షలు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు ఆలయం వద్ద ఉన్న ఖీణ=ల నుంచి రూ.85 లక్షల వరకు నిధులు ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.

ఈ నిధులతో:

పట్నాల మండపం నిర్మాణం – రూ.40 లక్షలు
బోనాల మండపం నిర్మాణం – రూ.40 లక్షలు
ప్రసాదం తయారీ కాంప్లెక్స్ – రూ.5 లక్షలు

వెరసి మొత్తం రూ.85 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నిబంధనల మేరకే నిధుల వినియోగం ఆమోదించిన ప్లాన్లు, అంచనాలు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగానే నిధులను వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనులకు వాస్తవంగా అవసరమైన మేరకు మాత్రమే ఖీణ=ల నుంచి నిధులు ఉపసంహరించుకోవాలని, మిగిలిన మొత్తాన్ని ఖీణ=లలోనే కొనసాగించాలని ఆదేశించింది. నిధుల ఉపసంహరణ, ఖీణ=ల వివరాలు, ఖర్చు చేసిన మొత్తం తదితర అంశాలతో పూర్తి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల భక్తులు, ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# ఊపందుకున్న యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణాలు

- రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గాల్లో స్కూళ్లకు ప్లాన్
- 87 చోట్ల వివిధ దశల్లో పాఠశాలల పనులు
- నిర్మాణాలకు రూ. 1,144.85 కోట్ల నిధులు విడుదల

**మన మీ వార్త అక్టోబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

హైదరాబాద్ విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాముఖ్యతనిస్తున్నారు. చదువుతోనే అన్ని రంగాల్లో మార్పు సాధ్యమని నమ్మిన సీఎం విద్యా శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బాల,బాలికలకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (YIIRS) ఏర్పాటుకు సీఎం శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో సమైక్యత, సమగ్రత చిన్నతనం నుంచే పెంపొందించాలనే భిన్నమైన ఆలోచనతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థులందరినీ ఒకే చోట కలిపి కులమతాలకతీతంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేల¯××=ాలకు రూపకల్పన చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో రెండు ¯××=ాలు నిర్మించనున్నారు. ఇందులో ఒకటి బాలికలకు, మరొకటి బాలురకు కేటాయిస్తారు. తొలి విడతలో 105 నియోజకవర్గాల్లో ఒక్కో¯××=ా నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటికే 87 పాఠశాలలు నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, మిగిలిన 18 పాఠశాలలకు పరిపాలన అనుమతుల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. వీటి నిర్మాణాలకు ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1,144.85 కోట్లు విడుదల చేసింది.

**ఆధునిక వసతులు**

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేల¯××=ాలకు రూపకల్పన చేశారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన-అభ్యసన సౌకర్యాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన డార్మిటరీలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మైదానాలు, డైనింగ్ బ్లాక్‌లు, బోధన, బోధనేతర సిబ్బందికి నివాస గృహాలతో ఈ పాఠశాలలను నిర్మిస్తున్నారు.

**తక్కువ వ్యయంతో ..**

ఇంజినీరింగ్ డిజైన్లు, ప్రస్తుత షెడ్యూల్ ఆఫ్ రేట్స్‌ను ఆధారంగా చేసుకుని ¯××=ా నిర్మాణ వ్యయ అంచనాలను పారదర్శకంగా రూపొందించారు. గతంలో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల కంటే తక్కువ నిర్మాణ వ్యయంతోనే





అత్యాధునిక వసతులు కలిగిన ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నారు. 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మించే ఒక్కో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌లో సుమారు 2,650 మంది విద్యార్థులకు వసతి కల్పించనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం సుమారు 5.36 లక్షల చదరపు అడుగులు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**శరవేగంగా నిర్మాణాలు..**

ప్రభుత్వం తొలి దశల్లో 87 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. వీటిలో 79 పాఠశాలల నిర్మాణ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. వీటిలో 70 నియోజకవర్గాల్లో కాంట్రాక్టర్లు పాఠశాలల నిర్మాణ పనులు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పనులు వేగంగా జరుగుతున్నాయి. పాలకుర్తి, ఆసిఫాబాద్, గజ్వేల్, ముధోల్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లోని¯××=ాలకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బోథ్, నిర్మల్ నియోజకవర్గాల్లో టెండర్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. శేరిలింగంపల్లి, సిర్పూర్, కామారెడ్డి, దుబ్బాక, సిరిసిల్ల, చంద్రాయణగుట్టలో పాఠశాలల నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఇటీవలే కేటాయించారు. ప్రస్తుతం వాటికి సంబంధించిన డీపీఆర్‌ల తయారీలో యంత్రాంగం కసరత్తు చేస్తోంది. మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో అనువైన స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది.

**18 పాఠశాలల అనుమతులు త్వరలోనే**

మొత్తం 105 నియోజకవర్గాల్లో ఇప్పటికే 87 పాఠశాలల నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, మిగిలిన 18 నియోజకవర్గాలకు సంబంధించిన ప్రక్రియ కూడా వేగంగా ముందుకు సాగుతోంది. కోరుట్ల, జనగామ, హుజురాబాద్, కరీంనగర్, అలంపూర్, సిద్దిపేట, నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, ఎల్బీ నగర్, మహేశ్వరం, సూర్యాపేట, ఉప్పల్, బాల్కొండ, నిజామాబాద్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన అంచనాలు పూర్తయ్యాయి. ఈ పాఠశాలలకు త్వరలోనే పరిపాలనపరమైన అనుమతులను ప్రభుత్వం మంజూరు చేయనుంది. అనుమతులు లభించిన వెంటనే ఆ నియోజకవర్గాల్లోనూ టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.

**కార్పొరేట్ కు దీటుగా..**

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళుతోంది. పరిపాలన అనుమతులు, టెండర్లు, నిధుల విడుదల, నిర్మాణాల పురోగతి అన్నీ సమాంతరంగా సాగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆధునిక విద్యా ప్రాంగణాలు త్వరలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# అగ్నిప్రమాదంలో గాయపడిన చిన్నారులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ రావు

**ములుగు** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్, నాగలక్ష్మి దంపతుల చిన్నారులు నిహస్వి (5), నిహాంత్ (2) ప్రమాదవశాత్తు చెత్తకుప్పల మంటలు తాకి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, వారి సోదరుడు కాకులమర్రి ప్రదీప్ రావు హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను నేరుగా వెళ్లి పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, తమ వంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావిరి చిన్నికృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

25 ఏళ్లుగా నిరంతర ప్రజాసేవ అందిస్తానని అప్పుడు ఊహించలేద ప్రధాని మోదీ అన్నారు. ప్రజా ఆశీర్వాద బలమే తనను ఇంతకాలం నడిపించిందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన నిరంతర ఆశీస్సులు, విశ్వాసం వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆశీస్సులు అందించిన దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. ప్రజలు, భగవంతుడి ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తానన్నారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల నిరంతర ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ ప్రయాణాన్ని, ప్రజలతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



**2001లో గుజరాత్ సీఎంగా తొలి అడుగు**

2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. అప్పటివరకు ఎన్నుకోబడిన పదవిలో పనిచేసిన అనుభవం తనకు లేకపోయినా, ప్రజా జీవితంలో కీలక బాధ్యతలు చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. అప్పట్లో 25 ఏళ్ల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగుతానని తాను ఊహించలేదని మోదీ తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా పలు పర్యాయాలు పనిచేసిన తర్వాత 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో సాధించిన ప్రతి విజయానికి ప్రధాన కారణం ప్రజలేనని స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నా, అందులో కోట్లాది భారతీయుల విశ్వాసం కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన లక్షలాది కార్యకర్తల శ్రమ కూడా తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని పాలనకు మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగినట్లు తెలిపారు.

**'ప్రతి అనుభవం ఓ పాఠమే'**

25 ఏళ్ల ప్రస్థానాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే తనలో మొదట కలిగే భావన కృతజ్ఞతేనని ప్రధాని అన్నారు. తన జీవితంలో ఎదురైన ప్రతి వ్యక్తి, ప్రతి సంఘటన ఏదో ఒక విషయాన్ని నేర్పిందని చెప్పారు. తనను గెలిపించినవారు వినయంగా ఉండటం నేర్పారని, ఓటమి లేదా ఎదురుదెబ్బలు తిరిగి నిలబడే శక్తిని ఇచ్చాయని మోదీ పేర్కొన్నారు. శ్రేయోభిలాషులు ప్రోత్సహించగా, విమర్శకులు తనను తాను లోతుగా పరిశీలించుకునే అవకాశం కల్పించారని చెప్పారు. తనకు మద్దతు ఇచ్చినవారు విశ్వాసం శక్తిని తెలియజేస్తే, తనను వ్యతిరేకించినవారు ప్రజాస్వామ్య బలాన్ని అర్థం చేసుకునేలా చేశారని వివరించారు. 25 ఏళ్ల ప్రస్థానం కేవలం గతాన్ని గుర్తుచేసుకునే సందర్భం కాదని ప్రధాని స్పష్టం చేశారు. భవిష్యత్తు కోసం కొత్త సంకల్పాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయమని అన్నారు.

**'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'**

తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదని మోదీ అన్నారు. దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారని చెప్పారు. తమను తాము 'దేశ సేవకులు, మానవాళికి సేవ చేసే సేవకులు'గా భావిస్తూ పనిచేస్తున్న ప్రతి స్వయంసేవకుడు, కార్యకర్తకు గౌరవంగా నమస్కరిస్తున్నట్లు తెలిపారు. దేశ సేవలో వారి నిబద్ధతను కొనియాడారు. వేదాల నుంచి స్వామి వివేకానంద వరకు గొప్ప ఆలోచనలను నిరంతరం ఆచరిస్తూ వచ్చిన భారతదేశం తనకు సేవ చేసే శక్తిని అందిస్తోందని ప్రధాని అన్నారు. వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వం ఉన్న దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. మానవత్వంపై ప్రపంచానికి విశ్వాసం కల్పించిన భారతదేశానికి సేవ చేస్తున్న సమయంలో తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదన్నారు.

**వికసిత్ భారత్ కోసం లక్ష్యాలు**

ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని, ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ వేగాన్ని ఇక ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించాలనే లక్ష్యంపై ఎలాంటి సందేహం లేదని మోదీ స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం, విభిన్న రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రపంచ ఉత్పాదక రంగానికి భారతదేశాన్ని ప్రధాన కేంద్రంగా మార్చడం. ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడలను భారతదేశంలో విజయవంతంగా నిర్వహించడం వంటివి కూడా సాధిస్తామని తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త శిఖరాలను అధిరోహించడం కూడా చేస్తామని వివరించారు.

**వినాయకుడికి ప్రత్యేక పూజలు**

అంతకు ముందు 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.

# ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకానికి సంబంధించిన 2023 చట్టంపై దాఖలైన పిటిషన్ల విషయంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం జరిగింది. ఈ అంశంపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్నమైన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సీజేఐలతో కూడిన కమిటీ చేసే సిఫార్సుపై సీఈసీ, ఈసీల నియామకాలను రాష్ట్రపతి చేస్తారని 2023 మార్చి 2న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సీజేఐ బదులు కేంద్ర మంత్రికి అవకాశమిస్తూ ఆ ఏడాది డిసెంబరులో పార్లమెంటులో చట్టాన్ని రూపొందించడంతో దాని రాజ్యాంగబద్ధ చెల్లుబాటును పలువురు సవాల్ చేశారు. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా? అనే అంశంపై సెప్టెంబర్ 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే ఈ అంశంపై ఇద్దరు న్యాయమూర్తులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ఫలితంగా భిన్నమైన తీర్పులు వెలువడ్డాయి.



**భిన్న తీర్పులు**

ఈ కేసును మరింత విస్తృతమైన రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలని కేంద్రం కోరింది. అయితే జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ అభ్యర్థనను తిరస్కరించారు. ఎంపిక కమిటీలో ఒక క్యాబినెట్ మంత్రిని చేర్చడం వల్ల దాని తటస్థ స్వరూపం పోతుంది. 2023 చట్టం కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ అధికారాన్ని కట్టబెడుతుందని అభిప్రాయపడ్డారు. విపక్ష నేత ఉనికి నామమాత్రం అవుతుందని, కమిటీలో ఆయనను చేర్చిన ఉద్దేశం అలంకారప్రాయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. కానీ, జస్టిస్ దత్తా వ్యాఖ్యను వ్యతిరేకిస్తూ, కేంద్ర వాదనను జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఏకీభవించారు. ఆర్టికల్ 145(3) ప్రకారం ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం అధికారికంగా నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిపై విస్తృత ధర్మాసనం పరిశీలించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో తదుపరి చర్యల కోసం ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వద్దకు పరిపాలనా పరంగా పంపాలని ద్విసభ్య ధర్మాసనం నిర్ణయించింది. తగిన సంఖ్యలో న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి, అంశంపై సమర్థవంతమైన, తుది నిర్ణయం తీసుకునేలా చేయాలని సూచించింది.

**తీర్పు వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్**

ఈ పరిణామాల నేపథ్యంలో భిన్నమైన తీర్పును రీకాల్ చేయాలని కోరుతూ ప్రత్యేక పిటిషన్ దాఖలైంది. సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ బుధవారం ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు. పిటిషన్‌ను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీజేఐ తెలిపారు. తమ పిటిషన్?కు సంబంధించిన వివరాలను ధర్మాసనానికి న్యాయవాది గోపాల్ వివరించారు. తొలుత ఈ రీకాల్ పిటిషన్?ను జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ప్రస్తావించినట్లు చెప్పారు. అయితే అనంతరం ఆ ధర్మాసనం నుంచి కేసును తప్పించారని, ప్రధాన న్యాయమూర్తి ముందు ఈ విషయాన్ని ప్రస్తావించాలని సూచించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే క్యూరేటివ్ పిటిషన్ కూడా దాఖలైందని ఆయన కోర్టుకు వెల్లడించారు. అయితే క్యూరేటివ్ పిటిషన్‌కు, ప్రస్తుతం దాఖలు చేసిన రీకాల్ పిటిషన్‌కు తేడా ఉందని స్పష్టం చేశారు. క్యూరేటివ్ పిటిషన్ తనదైన న్యాయపరమైన ప్రక్రియలో ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ప్రస్తుత దరఖాస్తు మాత్రం సెప్టెంబర్ 23న వెలువడిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతోందని వివరించారు.

# ఎల్‌కే అడ్వాణీని కలిసిన ప్రధాని మోదీ

బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్‌కే అడ్వాణీని ఆయన నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం కలిశారు. ప్రభుత్వాధినేతగా 25ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అడ్వాణీకి మోదీ కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అడ్వాణీ ఆరోగ్య విషయాలను పీఎం మోదీ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్?లో ఓ పోస్టు షేర్ చేశారు. 'అడ్వాణీజీని ఆయన నివాసంలో కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నాను. దశాబ్దాల తరబడి ఆయన అందించిన ప్రజా సేవ, జాతీయ జీవనంలో ఆయన చేసిన కృషి చెరగని ముద్ర వేశాయి. భారతదేశ పురోగతిని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు' అని పేర్కొంటూ అడ్వాణీతో దిగిన తాజా ఫొటోను మోదీ షేర్ చేసుకున్నారు. కాగా, పీఎం మోదీ ప్రభుత్వాధినేతగా నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేబీ శ్రేణులు సేవా సంకల్ప్ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించాయి. అంతకుముందు బుధవారం ఉదయాన్ని దిల్లీలోని శ్రీ వినాయక మందిరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.అనంతరం దిల్లీలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా తన 25ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఈ స్థాయికి వస్తానని తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. పని చేయడమే తన ధర్మమని, దేశం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి ఓటు బ్యాంకు రాజకీయాలు, కులాల వారీగా సమాజాన్ని విభజించడం అతిపెద్ద అవరోధాలని మోదీ హెచ్చరించారు.

**ప్రపంచం చూపు భారత్ వైపు**

ప్రస్తుతం ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందని అన్ని రంగాల్లో ఆవిష్కరణలతో కొత్త చరిత్ర లిఖించడానికి ఇదే సరైన సమయమని మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందన్నారు. ఈ వేగాన్ని ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. ప్రత్యర్థుల విమర్శలే తనను లోతుగా ఆలోచించేలా చేసి బలోపేతం చేశాయని అన్నారు.

## దిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

దేశ రాజధాని దిల్లీలోని సీమాపురిలో ఐదంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో గర్భిణి, ఒక చిన్నారి ఉండడం స్థానికంగా అందర్నీ కలచివేస్తుంది. మరో ఎనిమిది మంది ఈ ప్రమాదంలో గాయపడ్డారు. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భవనం పక్కనే ఉన్న ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో కొంతమందిని సురక్షితంగా బయటకు తీశారు. దిల్లీలో నిన్న సంభవించిన భూ ప్రకంపనలు కారణంగానే భవనం కూలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.
కాగా, ఇటీవలే దిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో బాలుర పీజీ భవనం కుప్పకూలి ఏడుగురు మృతి చెందిన ఘటన మరువకముందే మరో భవనం కుప్పకూలడం భద్రతా వైఫల్యాలను మరోసారి బట్టబయలు చేసింది.

## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అజయ్ రాయ్ స్థానంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ఆరాధన మిశ్రా మోనాను అధిష్ఠానం నియమించింది. రాష్ట్రంలో చేజారిన బ్రాహ్మణ ఓటు బ్యాంకును తిరిగి దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. అయితే, దశాబ్దం క్రితం విఫలమైన పాత వ్యూహాన్నే కాంగ్రెస్ పునరావృతం చేస్తోందన్న విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. గతంలో 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ ఇటువంటి వ్యూహాన్నే అనుసరించింది. అప్పటి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సూచన మేరకు, బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన షీలా దీక్షిత్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలోకి దింపింది. రాష్ట్ర జనాభాలో దాదాపు 10 నుంచి 12 శాతం ఉన్న బ్రాహ్మణ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటే పార్టీకి పూర్వవైభవం లభిస్తుందని అప్పట్లో అంచనా వేసింది. అయితే, ఆ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, తీవ్రంగా బెడిసికొట్టడంతో కాంగ్రెస్ కేవలం ఏడు స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం మరోసారి అదే బాటలో పయనిస్తున్న కాంగ్రెస్‌కు, ఈసారి మిత్రపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచే సవాళ్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ తన 'పీడీఏ' (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) నినాదాన్ని మరింత విస్తృతం చేశారు. పీడీఏలోని 'పి' అంటే 'పండిట్' (బ్రాహ్మణులు) అని కూడా అర్థం చెబుతూ ఆ సామాజికవర్గ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణులను విస్మరిస్తోందని ఆయన నిరంతరం విమర్శలు గుప్పిస్తున్నారు.

## 'ఎంపీలను కొడతారా ఇక్కడి నుంచి కదిలేదే లేదు'



భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డు మీదే నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తనను అక్కడి నుంచి లేపేందుకు ప్రయత్నించగా, మహిళా పోలీసులు తనపై దాడి చేశారని, తన శరీరమంతా గోళ్లతో గాయపరిచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీని కలవాలని వెళ్తుంటే ఎంపీలను కొడతారా? అని ప్రశ్నించారు. 'నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. కేవలం ఎన్నికల సంఘాన్ని కలవాలనుకున్న ఎంపీలతో వారు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ విధంగా ఎంపీలను కొడతారా? మహిళా పోలీసులు నన్ను గోళ్లతో గాయపరిచి కిందికి తోసేశారు. వారి బలగాలను వెనక్కి పిలవమనండి' అని ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జంతర్ మంతర్ సమీపంలోని ఆందోళన స్థలం నుంచి ప్రియాంక గాంధీని బలవంతంగా తరలించారు.

**రాహుల్ సహా పలువురు ఎంపీలు అదుపులోకి**

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకుని ఆ తర్వాత విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు చేరుకునే క్రమంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను కూడా నిరసన ప్రదేశానికి కొంత దూరంలోనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ ఎంపీలు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.

ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదు: మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా– శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశపై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

# పొదుపుమంత్రం పాటించక తప్పదు!

-మొదటిపేజీ తరువాయి

పెరుగుతున్న తాగునీటి సమస్యకు తగ్గట్లు జలమండలి తాగునీటిని సరఫరా చేయలేకపోతుంది. ప్రతి బొట్టును సర్దుబాటు చేస్తూ తాగునీటి అవసరాలను తీరుస్తోంది. అయినా భాగ్యనగరంలోని చాలా బస్తీలు, శివారు ప్రాంతాలు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. కోటిన్నరకు పైగా జనాభా ఉన్న భాగ్యనగరానికి కృష్ణా, గోదావరి జలాలతో పాటు సింగూరు, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ దాహం తీరుస్తున్నాయి.



### 100 నుంచి 200 ఎంజీడీల నీరు అవసరం

ఈ రిజర్వాయర్ల నుంచి నిత్యం జలమండలి దాదాపు 600 ఎం?జీడీల నీటిని అంటే 227 కోట్ల 12 లక్షల 46 వేల లీటర్లను సేకరించి సరఫరా చేస్తోంది. కృష్ణానది నుంచి 270 ఎంజీడీలు, గోదావరి నుంచి 162 ఎం?జీడీలు, సింగూరు, మంజీరా నుంచి 120 ఎం?జీడీలు, జంట జలాశయాల నుంచి 45 ఎం?జీడీల తాగునీరు జలమండలి పరిధిలోని 14న్నర లక్షల కనెక్షన్లకు సరఫరా అవుతోంది. అయితే ప్రజల అవసరాలకు మరో 100 నుంచి 200 ఎం?జీడీల నీరు అవసరమవుతోంది. లోటు వర్షపాతంతో బోరుబావులు ఎండిపోవడం వల్ల తమపై ఒత్తిడి పెరుగుతోందని జలమండలి చెబుతోంది. గృహాలతో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం జలమండలి నీటిపై ఆధారపడటం వల్ల ఇతర ప్రాంతాల్లో కొరత తలెత్తుతోందని స్పష్టం చేస్తోంది. “ఇప్పుడు మనకు డిమాండ్? 700, 750 ఎంజీడీల నీరు ఉంది. ఇప్పుడు సరఫరా చేస్తున్న 600 ఎంజీడీల నీరు అది మొత్తం నగరానికి సరిపోవాలి. కానీ జనవరి నుంచి జూన్?, జులై ఇలా మెల్లగా భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. దీంతో ఆ గ్రౌండ్ వాటర్‌ను సైతం మమ్మల్నే సరఫరా చేయమంటున్నారు. భూగర్భజలాలను పెంపొందించుకోవాలని ఎన్నోసార్లు మేము చెప్పాం. కానీ దానికి కొంతమంది మాత్రమే స్పందించారు. ఇంకా కొంతమంది ఈ రోజుకు కూడా రియక్ట్? కాలేదు. వాళ్లకు ఈ ఎండాకాలంలో ఇబ్బందికరంగా మారుతుంది”

### పంపింగ్ ద్వారా తాగునీటి సరఫరా

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు బాగా తగ్గాయి. 2025లో సెప్టెంబర్ చివరి నాటికి అన్ని ప్రాజెక్టుల్లో కలిపి 25 టీఎంసీల నిల్వ ఉంది. ఈ ఏడాది 15 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇప్పటికే సింగూరు, మంజీరా డెడ్ స్టోరేజీకి దగ్గరలో ఉండగా వారం నుంచి అత్యవసర పంపింగ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జంట జలాశయాల్లో గతేడాది సెప్టెంబరుతో పోలిస్తే నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయి. జూన్?లో స్వల్పంగా వరద వచ్చినప్పటికీ తర్వాత ఆశించిన వర్షాలు లేక పరివాహక ప్రాంతాలు ఎండిపోతున్నాయి. “ఇప్పుడు భూగర్భజలాల్ని అనవసరంగా వాడితే రేపు అవి కూడా దొరకవు. అత్యవసర పంపింగ్? ద్వారా కొన్ని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నాం. మనం ఇప్పుడు ఇచ్చే నీళ్లు 95 శాతం సరిపోవాలి. సరిపోవట్లేదంటే అదనంగా వాడుతున్నామని అర్థం. ఎల్?నినో కారణంగా వర్షపాతం తగ్గింది. ఇప్పుడే మనం స్పందించాలి. దీనికి అందరూ సహకరించాలి”

### శివారు ప్రాంతాలకు అందించటం సవాలే

నగరానికి ప్రధాన దిక్కైన నాగార్జున సాగర్?, గోదావరి పంపింగ్ పాయింట్ల వద్ద నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. అధికారుల అంచనా ప్రకారం ప్రస్తుత నీటి నిల్వలు రానున్న మూడు నెలలకే సరిపోతాయని భావిస్తున్నారు. మరోవైపు శివారు మున్సిపాలిటీలను గ్రేటర్?లో కలపడంతో వాటికి నీళ్లు ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం జలమండలికే అప్పగించింది. కోర్ సిటీలోనే అరకొరగా నీటిని అందిస్తోన్న జలమండలికి శివారు ప్రాంతాలకు నీరు అందించడం సవాలుగా మారింది. ఆ లోటును భర్తీ చేసేందుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా సాధ్యమైన త్వరగా ఆచరణలోకి రావడం లేదు. చాలా ప్రాంతాలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను నగర ప్రజలు అర్థం చేసుకొని నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని జలమండలి కోరుతోంది.

# 3 వేల చెట్లు...300 కోట్లు.. వీటి రికవరీ ఎవరు చేస్తారు...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ ను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం భారీ హెచ్ సి ఐ టి ఐ ప్రాజెక్టును ప్రతిపాదించింది. అయితే ఇందులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 1090 కోట్ల అంచనాథ దీనిని చేపట్టాలని ప్రభుత్వం భావించింది. ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లు నిర్మించాలని అనుకుంది. అయితే దీనిని ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పక్కనపెట్టింది. అయితే దీని అర్థం కేబీఆర్ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు పూర్తిగా రద్దు అయిపోయిందని కాదు.. దీని స్థానంలో కొత్త కాన్సెప్ట్ తో ఎలివేటెడ్ కారిడార్ ను తీసుకొస్తున్నది.కె.వి.ఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రభుత్వం గతంలో భారీగా ప్రణాళిక రూపొందించింది. పలు జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్లు.. అండర్ పాసులు.. స్టీల్ బ్రిడ్జిలు నిర్మించాలని అనుకుంది. 2024 లో ముందుగా ఈ పనులకు పరిపాలన అనుమతి తీసుకుంది. మొత్తంగా వీటి విలువ 826 కోట్లు అని అంచనావేసింది. ఆ తర్వాత వీటి విలువ పెరిగిపోయింది. మొత్తంగా 1090 కోట్లకు చేరుకుంది. కె.వి.ఆర్ పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ లో చెట్ల తొలగింపు విషయంలో న్యాయపరమైన అడ్డంకులు వచ్చాయి. దీంతో పనులు ముందుకు సాగలేదు. 2026 ఆగస్టులో కె.వి.ఆర్ పార్కు చుట్టూ క్లాక్ వైస్ వన్ వే ట్రాఫిక్ సిస్టంలో హైదరాబాద్ పోలీసులు అందుబాటులో తీసుకొచ్చారు. ముందుగా వాహనదారులకు కొంత గందరగోళం ఎదురైంది. ఆ తర్వాత సిగ్నల్ ప్రాంతాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్య కాస్త తగ్గిపోయింది.. ఇటీవల ట్రాఫిక్ పోలీస్ కమిషనర్.. జిహెచ్ఎంసి కమిషనర్ కలిసి పరిస్థితిని సమీక్షించారు. వన్ వే విధానం సజావుగా సాగుతున్నట్టు గుర్తించారు.వన్ వే తో ట్రాఫిక్ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగితే వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి జంక్షన్ వద్ద భారీ నిర్మాణాలు ఎందుకు అనే ప్రశ్న తెరమీదకి వచ్చింది. దీంతో పాత హెచ్ సిటీ విధానాన్ని పక్కనపెట్టి కొత్త పరిష్కారం మీద జిహెచ్ఎంసి దృష్టి పెట్టింది. అంటే కేబీఆర్ ఫ్లైఓవర్లు పూర్తిగా క్యాన్సిల్.. కాకపోతే పాత డిజైన్ మాత్రం కొనసాగుతుంది. మొత్తం హెచ్ సి ఐ టి ఈ ఆలోచన మాత్రం అలానే ఉంటుంది.



జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ అక్టోబర్ 3న పాత ప్రణాళికలోని పలు ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లను తొలగిస్తూ సవరించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.రోడ్ నెంబర్ 45.. ఫిలింనగర్.. మహారాజా అగ్రసేన్.. క్యాన్సర్ హాస్పిటల్ వంటి ప్రాంతాలలో ప్రతిపాదించిన పలు నిర్మాణాలను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ పక్కన పెట్టాలని నిర్ణయించింది. అదేవిధంగా ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్.. టీవీ9 జంక్షన్ వద్ద ఉన్న కొన్ని పాత ప్రతిపాదనలు మారే అవకాశం ఉంది.. పంజాగుట్ట ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు దాదాపు నాలుగు నాలుగు కిలోమీటర్ల ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదనకు జిహెచ్ఎంసి మొగ్గు చూపించింది. ఈ కారిడా ద్వారా పంజాగుట్ట పేపర్ నుంచి ఐటీ కాలర్ దిశగా వెళ్లే వాహనాలకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించాలి అనేది ప్రధాన ఉద్దేశం.ఇక ప్రాథమిక ప్రతిపాదన ప్రకారం ఎన్ ఎఫ్ సి ఎల్ జంక్షన్.. ముపాకం జ కాలేజీ ప్రాంతం.. జూబ్లీ చెక్‌పోస్ట్ అనే దిశలో ఎలివేటెడ్ మార్గం నిర్మించబోతున్నారు. ఇక ఇదే సమయంలో బంజర హిల్స్ రోడ్ నెంబర్ 1 వెళ్లే వాహనాల కోసం జలగం వెంగళరావు పార్క్ వైపు ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉంది.. గతంలో కేబీఆర్ చుట్టూ ఉన్న ప్రతి జంక్షన్లో ఒక ఫ్లైఓవర్ లేదా అండర్పాస్ అన్నట్టుగా ఉండేది. ఇప్పుడు జంక్షన్ల దగ్గర సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించడం కంటే ప్రధాన ట్రాఫిక్ ను ఒక పొడవైన ఎలివేటెడ్ కారిడార్ పైకి ఎక్కించి సిగ్నల్ ని మొత్తం దాటించడం.. అనే దిశగా మారిపోయింది.ప్రస్తుతం వన్ వే విధానం బాగానే పనిచేస్తుంది. కానీ హైదరాబాద్ కి రోజురోజుకు పెరుగుతోంది. ఐ టీ కాలర్ వైపు వెళ్లే వాహనాల సంచి కూడా భారీగానే ఉంటుంది. కాబట్టి ఈరోజు వన్ మీతో ట్రాఫిక్ కంట్రోల్ అయిందని రేపటి అవసరాలను అదే పరిష్కరిస్తుందా అనేది చూడాలి.. అందుకే ప్రభుత్వం పూర్తిగా నిర్మాణాలను వదిలేయకుండా ప్రధాన ప్రభాహానికి ఉపయోగపడే ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.

# రెండు వద్దు..మూడు ముద్దు...

**హైదరాబాద్ :** దేశంలో ఇళ్ల కొనుగోలుదారుల ప్రాధాన్యతల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు 2బీహెచ్ కే ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు విశాలమైన 3బీహెచ్ కే ఇళ్ల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ ‘అనరాక్’ నిర్వహించిన తాజా ‘వినియోగదారుల సెంటిమెంట్ సర్వే – ఊ1 2026’లో ఈ ఆసక్తికర విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 14 ప్రధాన నగరాల్లో 8,320 మందిపై ఈ సర్వే నిర్వహించారు.సర్వే ప్రకారం, ఇల్లు కొనాలనుకుంటున్న వారిలో అత్యధికంగా 48% మంది 3బీహెచ కే ఫ్లాట్లకే తమ మొదటి ఓటు వేశారు. ఆ తర్వాత 38% మంది 2బీహెచ్ కే ఇళ్లను ఎంచుకున్నారు. కేవలం 3బీహెచ్ కే లే కాకుండా, 4బీహెచ్ కే లేదా అంతకంటే పెద్ద ఇళ్లపై ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య కూడా 2024 ప్రథమార్థంలో 3% ఉండగా, ఇప్పుడు 5 శాతానికి పెరగడం గమనార్హం.నగరాల వారీగా చూస్తే, అహ్మదాబాద్‌లో అత్యధికంగా 57% మంది 3బీహెచ్ కే ఇళ్లను కోరుకుంటుండగా, చెన్నై, ఢిల్లీ–ఎన్సీఆర్ లో 53% మంది, హైదరాబాద్‌లో 52% మంది పెద్ద ఇళ్లవైపే మొగ్గుచూపుతున్నారు. బెంగళూరు, కోల్‌కతాలలో 46% మంది ఉండగా, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం అత్యల్పంగా 39% మంది మాత్రమే 3 బీహెచ కేలను ఇష్టపడుతున్నారు.ఈ మార్పు కేవలం విస్తీర్ణంలోనే కాకుండా బడ్జెట్‌లోనూ కనిపిస్తోంది. కొనుగోలుదారులలో 34% మంది రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల మధ్య ధర ఉండే ఇళ్లను ఎంచుకుంటున్నారు. మరో 27% మంది రూ.1.5 కోట్లకు పైబడిన ఇళ్లపై ఆసక్తి చూపడం విశేషం. రూ.45 లక్షలలోపు బడ్జెట్ ఇళ్లకు ఆదరణ గణనీయంగా తగ్గింది. సర్వేలో పాల్గొన్న వారిలో 68% మంది సొంత వాడకం కోసమే ఇల్లు కొంటున్నామని చెప్పగా, 32% మంది పెట్టుబడి కోసం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఆస్తుల ధరలు పెరుగుతున్నాయని 65% మంది ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, కొనుగోలు ప్రణాళికల నుంచి ఎక్కువ మంది వెనక్కి తగ్గడం లేదు. 44% మంది ఎలాగైనా కొనాలని భావిస్తుండగా, 38% మంది కొద్దికాలం వాయిదా వేయొచ్చని తెలిపారు. ఈ మార్పులపై అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి మాట్లాడుతూ, “ధరలు పెరుగుతున్నప్పటికీ, కొనుగోలుదారు లు విశాలమైన, నాణ్యమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇస్తు న్నారు. ప్రీమియం ఇళ్లపై ఆకాంక్ష కేవలం ధనవంతులకే పరిమితం కాదని, మధ్యతరగతిలోనూ ఈ ధోరణి బలపడు తోందని” వివరించారు. ఇప్పటికీ 60% మంది భారతీయులు స్టాక్స్, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే రియల్ ఎస్టేట్‌నే అత్యుత్తమ పెట్టుబడిగా భావిస్తున్నట్లు ఈ సర్వే స్పష్టం చేసింది.

## దసరాకు ప్రత్యేక బస్సులు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నడపనున్నారు. హైదరాబాద్ జోన్ నుంచి 2,155 బస్సులు (మహబూబ్‌నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440), గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేస్తుండగా, తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్‌ఆర్టీసీ ఒక నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, హాస్టళ్లు, కళాశాలల నుంచి కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఏర్పడి ముందస్తుగా బుక్ చేసుకుంటే, వారి వద్దకే బస్సును పంపి పికప్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టికెట్ ధరలను సవరించినట్లు టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలు పెంచారు. ప్రత్యేక బస్సుల్లో ఒకటిన్నర శాతం టికెట్ ధరలను సవరించించినట్లు యాజమాన్యం ప్రకటించింది. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం యథావిధిగా అమలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

## సీఈసీ రాజీనామా చేసే వరకు పోరాడతాం

-మొదటిపేజీ తరువాయి

కూర్చోం. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇండియా కూటమి నేతలంతా రోడ్ల మీదకు వస్తారు. అందుకే మేం డిమాండ్ చేస్తున్నాం, జ్ఞానేశ్‌కుమార్‌తో నరేంద్ర మోదీ రాజీనామా చేయించాలి” సర్?ను తక్షణమే నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్?గా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్?కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు.

### రాహుల్‌గాంధీకి మద్దతుగా జగ్గారెడ్డి దీక్ష

రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది

-మొదటిపేజీ తరువాయి

పెనుభారం మోపిందని గణాంకాలతో సహా వివరించారు. +9 బొగ్గు లేకుండానే సింగరేణితో ఒప్పందం ఎలా చేసుకున్నారని ప్రశ్నించారు.

యాదాద్రికి సింగరేణి నుంచి 1.7 మెట్రిక్ టన్నుల బొగ్గు సరఫరాకు ఒప్పందం చేసుకున్నారు, కానీ సప్లయ్ మాత్రం జరగలేదని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 2015 ఫిబ్రవరి 2వ తేదీన ఎల్‌వోఐ ఇచ్చారు. పవర్ ప్లాంట్‌కు స్థలం, డీపీఆర్‌తో పాటు కోల్ అలోకేషన్ కీలకం అయింది. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తారని భట్టి ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ వ్యవహారంపై వివరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు ఇస్తామని భట్టి తెలిపారు. ?రాష్ట్ర ప్రజలను గందరగోళ పరిచే అహేతుక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని భట్టి పేర్కొన్నారు.

### 20వేల మెగావాట్లకు చేరిన డిమాండ్

రోజువారీ విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్లకు చేరుకుందని భట్టి వెల్లడించారు. దాదాపు 20 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని మంత్రి భట్టి పేర్కొన్నారు. కర్ణాటక కంటే తెలంగాణలోనే అధిక విద్యుత్ డిమాండ్ ఉందని స్పష్టం చేశారు. రోజువారీ డిమాండ్ కర్ణాటకలో 15 వేలు, ఏపీలో సుమారు 13 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉన్నా కోతలు లేకుండా కరెంటు సరఫరా చేస్తున్నట్టు భట్టి తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులతో కొందామన్నా విద్యుత్ దొరకనప్పటికీ ప్రజా అవసరాల దృష్ట్యా నిరంతర సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 19,892 మెగావాట్లకు చేరిన పీక్ పవర్ డిమాండ్. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక విద్యుత్ డిమాండ్. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోను ప్రైవేటీకరించే ఆలోచనే లేదు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుంది. భారీగా విద్యుత్ డిమాండ్ పెరిగినా నిరంతర విద్యుత్ అందిస్తున్నాం. జెన్‌కో, డిస్కంలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నామని ఆరోపిస్తున్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు అలా మాట్లాడడం సరికాదు. యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది?”

### తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచన

బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించొద్దని ఆయన అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కూడా తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తామని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఒక పవర్ ప్లాంట్ పెట్టేముందు అవసరమైన కోల్ చూసుకుని పెడతారన్నారు. సింగరేణి నుంచి గ్రేడ్ 9 కోల్ సప్లయ్ చేస్తామని తెలిపారు. ఇంత చేసిన విద్యుత్? సిబ్బందిని అభినందించకుండా విమర్శలు చేస్తున్నారని మాట్లాడారు.

## కొత్త ల్యాండ్ పూలింగ్‌తో అభివృద్ధి చేసిన ప్లాట్లు

**హైదరాబాద్ :** భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. భూములు తీసుకుని డబ్బులు చెల్లించే విధానానికి బదులుగా.. భూయజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం మూసీ ప్రక్షాళన, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలోని కొన్ని ప్రాజెక్టుల్లో ఈ విధానం అమలవుతోంది. అక్కడ మంచి ఫలితాలు వస్తే రాష్ట్రంలోని సాగునీరు, రహదారులు, భవనాలు సహా వివిధ శాఖల ప్రాజెక్టులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇందుకోసం తెలంగాణ సమగ్ర ప్రాంత అభివృద్ధి, ప్రణాళిక బిల్లు–2026ను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే హెచ్ఎండీఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్లు సహా ప్రభుత్వం గుర్తించే ఇతర సంస్థలు ల్యాండ్ పూలింగ్ చేపడతాయి.రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ప్రతిపాదిత బుల్లెట్ రైలు టెర్మినల్ వంటి ప్రాజెక్టులకు వేల ఎకరాలు అవసరం. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూముల అవసరం ఎక్కువగా ఉంది. దీంతో ప్రభుత్వం ఈ విధానంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఈ పథకంలో పట్టా భూముల యజమానులతో పాటు అసైన్డ్ భూములు, సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, కొన్ని ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు కూడా ప్రయోజనం కల్పించనున్నారు. అయితే తిరిగి ఇచ్చే భూమి విస్తీర్ణం, భూమి హక్కు, ప్రాంతాన్ని బట్టి మారుతుంది.ఈ విధానంలో రెండు మార్గాలను ప్రతిపాదించారు. యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పూలింగ్ కోరితే దాన్ని ‘కన్సెంట్ బేస్డ్ ల్యాండ్ పూలింగ్’గా పరిగణిస్తారు. రింగ్ రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, కొత్త పట్టణాల వంటి కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం స్వయంగా చేపట్టే పూలింగ్‌ను ‘గైడెడ్ ల్యాండ్ పూలింగ్’గా పేర్కొన్నారు.మూసీ ప్రాజెక్టు, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ ప్రాజెక్టులకు ఇప్పటికే ప్రభుత్వం జీవో 240, జీవో 243 జారీ చేసింది. వీటి ప్రకారం పట్టా భూములకు ఎకరానికి గరిష్ఠంగా 1,400 చదరపు గజాలు లేదా అభివృద్ధి చేసిన భూమిలో 50 శాతం వాటా.. ఏది తక్కువైతే అది లభిస్తుంది. సరస్సులు, నదుల బఫర్ ప్రాంతాల్లో ఎకరానికి 800 చదరపు గజాలు, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో 400 చదరపు గజాల వరకు ఇవ్వనున్నారు.భూసేకరణ చట్టాన్ని పక్కన పెట్టేందుకే ఈ విధానం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు నోటీసులు, అభ్యంతరాలకు అవకాశం, పరిహారం, పునరావాసం వంటి నిబంధనలు కొనసాగుతాయని చెబుతున్నారు.

# దాండియాలో అన్య మతస్తుల పాల్గొంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

**కొండా శ్రీకాంత్ బజరంగ్ దళ్ కన్వీనర్**
తెలంగాణ ప్రాంతం

దసరా నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించే దాండియా కార్యక్రమంలో ఇస్లాం, ఇతర మతస్తుల పాల్గొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలంగాణ స్టేట్ బజరంగ్ దళ్ కన్వీనర్ కొండా శ్రీకాంత్ హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం కోఠిలోనివిశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మందిర ప్రబంధ సమితి సభ్యులు ముసాపేట రామరాజు, బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొండా, భాగ్యలక్ష్మి విభాగ్ బజరంగ్ దళ్ కన్వీనర్ అఖిల్, ప్రచార ప్రసార ప్రాంత సోషల్ మీడియా ప్రముఖ్ దీరజ్, అభిషేక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూసాపేట రామరాజు మాట్లాడుతూ దుర్గా నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా పూజిస్తాం. దానితో పాటు కొన్నిచోట్ల దాండియా, గర్భ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నాం. కానీ ఈ కార్యక్రమంలో అన్య మతానికి సంబంధించిన వారు అక్రమంగా చొరబడి ఆధార్ కార్డులో హిందువులుగా పేర్లు మార్చుకొని, వారి కట్టు బొట్టు విషయాల్లో కూడా ఏ మాత్రం హిందువులకు తగ్గకుండా మార్పులు చేసుకొని పాల్గొంటున్నారు. ఇందులో పాల్గొని అక్కడ ఉన్న హిందూ మహిళల్ని, అమ్మాయిల్ని టార్గెట్‌గా చేసుకొని లవ్ జిహాద్‌కు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి దుస్సాహసాన్ని విశ్వ హిందూ పరిషత్ ఎప్పటికీ సహించబోదని తీవ్రంగా హెచ్చరించారు. కొండా శ్రీకాంత్ మాట్లాడుతూ... దాండియా నృత్యంలో ఆధార్ కార్డు మార్పులు చేసుకొని మేము హిందువులం అని అసత్య మాటలు చెప్పి హిందు అమ్మాయిల్ని, మహిళల్ని మభ్యపెట్టి వారిని ప్రేమ పేరుతో లోబర్చుకొని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఇస్లాం మత గ్రంథంలో పేర్కొన్నట్టుగా హిందువులు అంటే కాఫీర్లు అని, వారితో స్నేహం చేయడం, వారి దేవీ దేవతలను పూజించడం, వారి




అన్న ప్రసాదాలను తినడం ఇస్లాం మతానికి విరుద్ధం అని చెప్తున్నారు. కానీ ఇన్ని నీతులు చెప్తున్న వారు హిందువులు చేసే కార్యక్రమంలో ఎందుకు పాల్గొంటున్నారని ప్రశ్నించారు. వారి టార్గెట్ ఏమిటి? మీకు అంతలా హిందువుల కార్యక్రమంలో పాల్గొనాలని అనిపిస్తే ముందుగా మీరు మీ సోదరీ సోదరులను కూడా ఈ కార్యక్రమానికి తీసుకురండి. వారితో మా హిందూ యువకులు కూడా కలిసి దాండియా నృత్యం ఆడుతారని తెలియజేశారు. ఇలా చేయలేని పక్షంలో మీరు హిందువులుగా ఘర్ వాపస్ ద్వారా హిందువులుగా మారి ఈ కార్యక్రమంలో ఎలాంటి అభ్యంతరం లేకుండా పాల్గొనవచ్చని తెలిపారు. దాండియా కార్యక్రమాన్ని నిర్వహించే నిర్వాహకులకు విశ్వ హిందూ పరిషత్-బజరంగ్ దళ్ తరపున తీవ్రమైన హెచ్చరిక తెలియజేస్తున్నాం. మీరు కనుక ఈ కార్యక్రమంలోకి వచ్చేవారి ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వారి వేష భాషలను కూడా పరిగణలోకి తీసుకొని వారు హిందువులు కాని ఎడల వారిని తక్షణమే పోలీసులకు లేదా మా కార్యకర్తలకు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి బౌన్సర్లను కూడా ఎట్టి పరిస్థితుల్లో కేవలం హిందువులను మాత్రమే రక్షణగా ఉంచవలసిందిగా, హిందువులు కాని వారిని ఉంచితే కార్యక్రమ నిర్వహణను తప్పకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కొనసాగుతున్న రుతుపవనాల నిష్క్రమణ

**హైదరాబాద్ :** తెలుగురాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. శీతాకాలంలో కూడా వేసవి తల పించే ఉక్కపోత నుంచి తెలుగురాష్ట్రాల ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ.. నేడు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బంగాళాకాతంలోని ఉపరితల ఆవర్తనం, నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతున్న ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే కొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం, మరికొన్ని ప్రాంతాల్లో ఉక్కపోతలు కూడా ఉంటాయని స్పష్టం చేసింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఉదయం పూట ఆహ్లాదకరమైన చల్లని వాతావరణం, చల్లటి గాలులు వీస్తాయని.. మధ్యాహ్నం మాత్రం నిన్నటితో పోల్చుకుంటే ఒకటి రెండు రేట్లు ఎక్కవగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచానా వేసింది. దీంతో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నగరవాసుల ఉక్కపోతను ఎదుర్కోవసి రావచ్చు.. ఇక సాయంత్రం మళ్లీ వాతావరణం మారుతుంది. సాయంత్రం సమయంలో నగరంలో చాలా ప్రాంతాల్లో తేలిపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల్లో కూడా ఇదే తరహా వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కొన్ని జిల్లాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డిలో మాత్రం నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వర్షాల సమయంటో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల



వేగంతో బలమైన గాలులు కూడా వీస్తాయని అంచనా వేసింది. బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా తీరప్రాంత జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళంలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడే ఛాన్స్ ఉందని అంచానా వేసింది. అలాగే దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
## ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు

**హైదరాబాద్ :** సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా



ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## నా వీడియోలను మార్ఫింగ్ చేశారు:
### బీఆర్‌ఎస్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్‌ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయిస్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన చామల... బీఆర్‌ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడుతున్నందుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్‌ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారిపై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## హైదరాబాద్‌లో 30 మంది ముస్లిం ఓటర్ల తొలగింపు యత్నం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఓటర్ల జాబితా నుంచి 30 మంది ముస్లింల పేర్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్‌పై కేసు నమోదైంది. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే, ముషీరాబాద్ నియోజకవర్గంలోని సూర్య నగర్ పోలింగ్ స్టేషన్ నెం. 210 పరిధిలో ఎస్. బాలచందర్ అనే బీజేపీ బూత్ ఏజెంట్, 30 మంది ఓటర్ల పేర్లను తొలగించాలని కోరుతూ సెప్టెంబర్ 28న ఫారం-7 దరఖాస్తులను సమర్పించారు. బాధితులంతా ముస్లిం వర్గానికి చెందినవారే. అధికారులు వాటిని మూకుమ్మడిగా స్వీకరించేందుకు నిరాకరించడంతో, అతను ఆ పత్రాలను అక్కడే వదిలివెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌ఓ) టి. ప్రవీణ్ కుమార్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులు జరిపిన విచారణలో ఆ 30 మంది ఓటర్లు వారి చిరునామాల్లోనే నివసిస్తున్నట్లు నిర్ధారణ అయింది.

## ఊపందుకున్న యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణాలు

**రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గాల్లో స్కూళ్లకు ప్లాన్**
**87 చోట్ల వివిధ దశల్లో పాఠశాలల పనులు**
**నిర్మాణాలకు రూ. 1,144.85 కోట్ల నిధులు విడుదల**

**హైదరాబాద్ :** విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాముఖ్యతనిస్తున్నారు. చదువుతోనే అన్ని రంగాల్లో మార్పు సాధ్యమని నమ్మిన సీఎం విద్యా శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బాల,బాలికలకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (జఐఎఖీూ) ఏర్పాటుకు సీఎం శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో సమైక్యత, సమగ్రత చిన్నతనం నుంచే పెంపొందించాలనే భిన్నమైన ఆలోచనతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థులందరినీ ఒకే చోట కలిపి కులమతాలకతీతంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేలా జఐఎఖీూలకు రూపకల్పన చేశారు. ప్రతి శాసనసభనియోజకవర్గంలో రెండు జఐఎఖీూలు నిర్మించనున్నారు. ఇందులో ఒకటి బాలికలకు, మరొకటి బాలురకు కేటాయిస్తారు. తొలి విడతలో 105 నియోజకవర్గాల్లో ఒక్కో జఐఎఖీూ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటికే 87 పాఠశాలలు నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, మిగిలిన 18 పాఠశాలలకు పరిపాలన అనుమతుల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. వీటి నిర్మాణాలకు ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 1,144.85 కోట్లు విడుదల చేసింది.

## ఏపీ విద్యా చట్ట సవరణలకు కేబినెట్ ఆమోదం

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత బుధవారం జరిగిన మంత్రి వర్గ భేటీలో పలు అంశాలకు మంత్రివర్గం అమోదం తెలిపింది. వివరాలు మంత్రి కొలుసు పార్ధసారది పాఠశాలల ఏర్పాటుకు నిబంధనలు సరళీకరణ, విదేశీ వర్సిటీల క్యాంపస్లకు ఏపీ పాలసీ 2026, వేట్ యూనివర్సిటీల క్యాంపస్ల పాలసీకి ఆమోదం తెలిపింది. నక్కనపల్లెలో ఐంఆం గెస్టౌస్కు 1.69 ఎకరాల భూమి, ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణ, కడప, ప్రకాశం జిల్లాల్లో భూముల వర్గీకరణ మార్పు, ఆలయాలు, బీసీ విద్యాసంస్థల కోసం భూముల మార్పు, పట్టణ గృహ సమస్యలపై ముగ్గురు మంత్రులతో కమిటీ కి అమోదం లభించింది. ఈ కమిటీ 45 రోజుల్లో పట్టణ గృహ సమస్యలకు పరిష్కారం, ఖాళీగా ఉన్న ఇళ్లపై సమగ్ర అధ్యయనం చేయనుంది. రెండు లక్షల మందికి భూమి సేకరణపై 45 రోజుల్లో నివేదిక. పిఎంఎవూ 2.0 లో ఏపీకి స్కాచ్ అవార్డు లభించిందని మంత్రి పార్ధసారథి వెల్లడించారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ :** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గకు సుప్రీం కోర్టులో చెక్కెదురయింది. 'డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు'లో ట్రయల్ గడువును పొడిగించాలని కోరుతూ లక్ష్మీదుర్గ పిటిషన్ దాఖలు చేసిన విషయ తెలిసిందే. ట్రయల్ కోర్టు జడ్జి లేఖ రాస్తే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ట్రయల్ గడువు పొడిగించాలనే హక్కు నిందితులకు ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## ఓంకారేశ్వర ఆలయాభివృద్ధికి రూ.1,108 కోట్లు మంజూరు

**హైదరాబాద్ :** మూసీ నది ఒడ్డున మంచిరేవులలోని ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి, సిక్స్ లైన్స్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1,108.27 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి టెక్నికల్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఆర్అండ్బీ ఇంజినీరింగ్ చీఫ్ ఛైర్మన్గా, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ చీఫ్ కోఛైర్మన్గా వ్యవహరిస్తారు.

## విద్యుత్ కోతలపై మండలంలో రైతుల ధర్నా

**సిద్ధిపేట :** వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ రాయపోల్ మండలం చేగుంట?గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగే విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చిచెప్పారు. రైతుల రాస్తారోకోతో చేగుంట?గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు కొంతసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే విద్యుత్ సమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. ఏడీఈ హామీతో ఆందోళన విరమణ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏడీఈ మధుసూదన్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిశీలించి వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారి హామీతో రైతులు ఆందోళన విరమించారు. అనంతరం రాస్తారోకోను విరమించడంతో రహదారిపై నిలిచిపోయిన వాహనాల రాకపోకలు క్రమంగా పునరుద్ధరించబడ్డాయి. కార్యక్రమంలో వీర నగర్. రామారం. వడ్డేపల్లి. సయ్యద్ నగర్. దొడ్లపల్లి. వీరారెడ్డిపల్లి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో తగ్గిన బస్సు చార్జీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ దసరా రానున్న క్రమంలో శుభవార్త అందించింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు తిరుగుతున్న పుష్పక్ బస్సుల్లో ఛార్జీలకు సంబంధించి ఆర్టీసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పుష్పక్ బస్సుల్లో ఛార్జీలను భారీగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఏకంగా ఛార్జీలను 40 శాతం వరకు తగ్గిస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంచూరి శ్రీధర్ ప్రకటన జారీ చేశారు. బుధవారం నుంచే ఈ చార్జీలను అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ తగ్గింపు తర్వాత ఏయే ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే బస్సుల్లో ఛార్జీలు ఎలా ఉన్నాయనేది ఒకసారి చూద్దాం. లింగంపల్లి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు నడుస్తున్న పుష్పక్ బస్సుల్లో ఇప్పటివరకు చార్జీలు రూ. 350గా ఉండగా.. ఇప్పుడు రూ. 200కి తగ్గించారు. ఇక శిల్పారామం, గచ్చిబౌలి, కొత్తగూడ నుంచి ఎయిర్‌పోర్ట్ బస్సుల్లో రూ. 350 నుంచి రూ. 150కి తగ్గించినట్లు వెల్లడించారు. ఇక అల్విన్ ఎక్స్‌రోడ్ నుంచి మొన్నటివరకు రూ. 350 చార్జీ ఉండగా.. ఇప్పుడు రూ. 200కు తగ్గించారు. అలాగే మియాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లే పుష్పక్ బస్సులో చార్జీ రూ. 350 ఉండగా.. రూ. 250కు తగ్గించారు. జేబీఎస్-శంషాబాద్ ఎయిర్పోర్ట్, జేఎన్‌టీయూ-ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్సుల్లోనూన రూ. 350 నుంచి రూ. 200కి తగ్గించారు. మొత్తాన్నికి అన్ని రూట్లలో రూ. 150 మేర టికెట్ ధరలు తగ్గించారు. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు ఛార్జీల భారం తగ్గనుంది. ఇక జేబీఎస్?మెహదీపట్నం, జేబీఎస్?ఆరాంఘర్ మార్గంలో కూడా కొన్ని బస్సుల్లో టికెట్ చార్జీలను రూ. 100 మేర తగ్గించారు. దీంతో ప్రయాణికులకు జర్నీ ఖర్చు తగ్గనుంది. ప్రైవేట్ క్యాబ్‌లు, ట్యాక్సీలలో ఎయిర్‌పోర్టుకు వెళ్లాలంటే అధిక చార్జీలు ఉంటాయి. అదే ఆర్టీసీ బస్సుల్లో తక్కువ ధరతో ప్రయాణించవచ్చు. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణం అందించేందుకు టీజీఎస్ఆర్టీసీ ఈ మార్పులు చేసింది. కుటుంబంతో కలిపి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేవారికి మరింత ఆదా అవుతుంది. ఇటీవల శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి పెరగడం, పుష్పక్ బస్సుల్లో డిమాండ్ కారణంగా ఛార్జీలను సవరించారు. దీని వల్ల ఎయిర్‌పోర్ట్‌కు ప్రజా రవాణా మెరుగుపడనుంది. పుష్పక్ బస్సుల్లో ఏసీ సౌకర్యం కూడా ఉంటుంది. కాగా ఇటీవల రవాణశాఖ కామన్ పాస్‌ను విడుదల చేసింది. ఈ పాస్ ద్వారా మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. విడివిడిగా టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

# బిజినెస్

## పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు షాకిచ్చిన ఎయిర్‌టెల్.. టారిఫ్‌ల ధరలు పెంపు..!




దేశంలోని ప్రముఖ టెలికామ్ సంస్థ భారతీ ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు షాకిచ్చింది. పోస్ట్‌పెయిడ్ ప్లాన్ల టారిఫ్‌లను సుమారు 3 నుంచి 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు ఈ నెల 8వ తేదీ (గురువారం) నుంచే అమల్లోకి వస్తాయని కంపెనీ స్పష్టంచేసింది. అయితే ధరల పెంపుతోపాటు వినియోగదారులను ఆకర్షించేందుకు కొత్తగా ఉచిత అంతర్జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని కూడా జోడించింది. తాజాగా సవరించిన ప్లాన్‌లు అన్నింటిలోనూ ప్రతి సిమ్‌కు ఏడాదికి ఒకసారి ఉచితంగా అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్‌ను అందిస్తున్నట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ కాంప్లిమెంటరీ ప్యాక్‌లో భాగంగా 5 రోజుల వ్యాలిడిటీతో 5జీబీ డేటా, 60 నిమిషాల కాల్స్, 25 అవుట్‌గోయింగ్ ఎస్ఎంఎస్, ఉచిత ఇన్‌కమింగ్ ఎస్ఎంఎస్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి. తరచూ విదేశీ ప్రయాణాలు చేసేవారికి ఈ కొత్త బెనిఫిట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కంపెనీ భావిస్తున్నది. ఈ ప్లాన్ల కింద అపరిమిత డేటా, కాలింగ్ సౌకర్యాలు యథావిధిగా కొనసాగుతాయి. నూతన మార్పుల ప్రకారం.. వ్యక్తిగత కనెక్షన్ల కోసం ఉద్దేశించిన రూ.449 ప్లాన్ ధరను రూ.499కి పెంచారు. ఇక ఫ్యామిలీ ప్లాన్ల విషయానికొస్తే.. గతంలో రెండు సిమ్‌ల కోసం రూ.699గా ఉన్న ప్లాన్ ధర ఇప్పుడు రూ.749కి చేరింది. మూడు సిమ్‌లతో లభించే రూ.999 ప్లాన్ కోసం ఇకపై రూ.1,049 చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా నాలుగు సిమ్‌ల కోసం రూ.1,249, రూ.1,449 ధరలతో ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఐదు సిమ్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ స్టాండర్డ్ సబ్‌స్క్రిప్షన్‌తో వచ్చే ప్లాన్ ధరను రూ. 1,799గా నిర్ణయించారు. ఈ మార్పులపై భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి మాట్లాడుతూ.. భారత మార్కెట్లో తమ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. దేశంలోనే అత్యుత్తమ నెట్‌వర్క్ అనుభవంతోపాటు 5+పై ఫాస్ట్ లేన్ టెక్నాలజీ, స్పామ్, మోసాల నుంచి నిరంతర రక్షణ కల్పిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ స్కీముల్లో ప్రైవేట్ బ్యాంకులు



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి ముద్రా యోజన, స్టాండప్ ఇండియా సహా ఆర్థిక సమ్మిళితత్వానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల్లో మరింతగా పాలుపంచుకోవాలని ప్రైవేట్ బ్యాంకులకు ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి సంజయ్ లోహియా సూచించారు. ఇందుకు సంబంధించి అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకుల చీఫ్‌లతో భేటీ సందర్భంగా ఆయన ఈ విషాలు తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలకు సేవలందించడంపైనా, వారి బ్యాంకింగ్ అవసరాలను తీర్చడంపైనా మరింతగా దృష్టి పెట్టాలని ప్రైవేట్ బ్యాంకులను ఆయన కోరారు. భేటీ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిని సమీక్షించినట్లు ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# రుణ గ్రహీతలకు ఆర్‌బీఐ షాక్.. ఇంటి, వాహన రుణాలపై పెరగనున్న వడ్డీ రేటు..!

ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దాంతో రెపోరేటు 5.50 శాతానికి చేరింది. ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజులపాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటును 5.75 శాతానికి పెంచారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దాంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జూలైలో ఇది 4.45 శాతంగా ఉంది. అదేవిధంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపోరేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపోరేటు పెరగవచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండవచ్చని ఎస్‌బీఐ రిసెర్చ్ పేర్కొన్నది.




### పెరిగిన వడ్డీ భారం మీ లోన్‌పై ఏవిధంగా ప్రభావితం చూపుతుంది?

ఫ్లోటింగ్ ఇంట్రెస్ట్ రేటుకు హౌసింగ్, వెహికల్ లేదా ఇతర స్థిరాస్తి లోన్ తీసుకున్నవారిపై వడ్డీ భారం పడనుంది. ఈ వడ్డీ భారాన్ని ఆయా బ్యాంకులు రెండు రకాలుగా వినియోగదారునిపై వేయనున్నాయి. నేరుగా ఈఎంఐపైన వేస్తే మీరు చెల్లించే నెలవారి ఈఎంఐ పెరుగుతుంది. అలా కాకుండా లోన్ కాలవ్యవధి పైన కూడా వేయవచ్చు. అంటే.. ఈఎంఐలో తేడా రాకుండగ మొత్తం లోన్ చెల్లించే కాల వ్యవధి పెరుగుతుంది. బ్యాంకును సంప్రదించి ఈ రెండింటిలో ఏది మీకు వర్తించింది అనేది తెలుసుకోవచ్చు. ఈఎంఐ పెంచుకోవడం మంచిదా? లేక లోన్ కాలవ్యవధి పెంచుకుంటే మంచిదా అనేది ఆర్థిక నిపుణులను అడిగి తెలుసుకోవాలి.

# ఆర్బీఐ రెపో రేట్ పెంపు ప్రభావం.. భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్

భారత స్టాక్ మార్కెట్ బుధవారం భారీగా నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 429 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 173 పాయింట్లు నష్టపోయింది. రెపో రేట్ పెంచుతూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. రెపో రేటును ఆర్బీఐ 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) పెంచడంతో రెపో రేటు మొత్తం 5.50 శాతానికి పెరిగింది. 2023 ఫిబ్రవరి తర్వాత రెపో రేటును ఆర్బీఐ పెంచింది. ఈ నిర్ణయం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. దీంతో స్టాక్ మార్కెట్ నష్టాల్లో కొనసాగింది. సెన్సెక్స్ 429.11 పాయింట్లు (0.59 శాతం) నష్టపోయి 72,638.70 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 173.05 పాయింట్లు (0.76 శాతం) నష్టపోయి 22,603.05 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 76.43 పాయింట్లు (0.43 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 15.71 పాయింట్లు (0.17 శాతం) లాభపడింది. నిఫ్టీ మెటల్ షేర్లు 2.33 శాతం పడిపోగా, నిఫ్టీ ఆటో 1.58 శాతం నష్టపోయింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ మాత్రం ఒక శాతం లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ స్వల్పంగా బలహీనపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో కోటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అత్యధికంగా కోటక్ బ్యాంక్ షేర్లు 2.21 శాతం లాభపడ్డాయి. మరోవైపు ఏసియన్ పెయింట్స్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, బీఈఎల్, టైటాన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అత్యధికంగా నష్టపోయింది టైటాన్ (3.52 శాతం). డాలర్‌తో 45 పైసలు పడిపోయిన రూపాయి 96.77 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర స్వల్పంగా పెరిగింది. 0.98 శాతం పెరిగిన బ్యారెల్ క్రూడాయిల్ ధర 101.5 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# దంచికొట్టిన వార్నర్.. బంగ్లాదేశ్‌పై ఆసీస్ ఘన విజయం

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2026 టోర్నీలో ఇవాళ ఆస్ట్రేలియా ఛాంపియన్స్, బంగ్లాదేశ్ ఛాంపియన్స్ జట్లు తలపడ్డాయి. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బంగ్లాదేశ్‌పై 37 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ (38 బంతుల్లో 66; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కల్లమ్ ఫెర్గూసన్ (36 బంతుల్లో 63; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ శతకాలతో సత్తా చాటారు. వికెట్ కీపర్ బెన్ డంక్ (45 నాటౌట్) కూడా బ్యాట్ ఝులిపించాడు. బంగ్లా బౌలర్లలో అబు జయేద్ 3 వికెట్లు పడగొట్టగా.. జియావుర్ రహ్మాన్ 2, రుబెల్ హొసేన్ ఓ వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. కెప్టెన్ మహ్మదుల్లా (73 నాటౌట్) ఒంటరిపోరాటం చేసినా తన జట్టును గెలిపించలేకపోయాడు. నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 166 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో ఫవాద్ అహ్మద్ 2, బెన్ హిల్ఫెన్హాస్, కేన్ రిచర్డ్‌సన్, డి ఆర్కీ షార్ట్ తలో వికెట్ పడగొట్టారు.



## టీ20ల్లో ఏడవ ర్యాంక్‌కు చేరిన శ్రేయాస్ అయ్యర్

**దుబాయ్:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ సెంచరీ కొట్టిన శ్రేయాస్ అయ్యర్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. కెరీర్‌లోనే బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. 43 బంతుల్లో 102 రన్స్ చేసిన అయ్యర్.. టీ20ల్లో ప్రస్తుతం ఏడవ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరో వైపు వన్డే కెప్టెన్ శుభమన్ గిల్.. ఆ ఫార్మాట్ బ్యాటింగ్ పొజిషన్‌లో టాప్‌లో ఉన్నాడు. తొలి టీ20లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయాస్ ఏకంగా 18 స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ఆ ఫార్మాట్‌లో బెస్ట్ ర్యాంక్ సాధించిన మూడవ భారత బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచాడు. టాప్-10 స్థానాల్లో నలుగురు భారత బ్యాటర్లు ఉండడం గమనార్హం. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 8 స్థానాలు ఎగబాకి 46వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.



# స్పోర్ట్స్

## సూపర్ కింగ్స్‌లోకి పోలార్డ్



వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో జట్టు మారాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఆడిన అతడు.. 2027 సీజన్ కోసం? జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జతకట్టాడు. ఇవాళ జరిగిన వేలంలో పోలార్డ్‌ను సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంది. వేలానికి ముందు కేప్‌టౌన్ పోలార్డ్‌ను విడుదల చేసింది. దీంతో అతను 1.5 మిలియన్ ర్యాండ్‌ల (సుమారు రూ. 87 లక్షలు) బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. పోలార్డ్ సూపర్ కింగ్స్ జట్టులో విండీస్ సహచరులు జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్ తదితరులతో కలుస్తాడు.

2027 సీజన్ కోసం జోబర్గ్ సూపర్ కింగ్స్ నిలుపుకున్న ఆటగాళ్లు..

జొరెన్ బాచర్, మాథ్యూ డివిలియర్స్, లియుస్ డు ప్లూయ్, డోనోవన్ ఫెరీరా, డయాన్ ఫారెస్టర్, అకీల్ హొసేన్ (వెస్టిండీస్), డువాన్ జాన్సెన్, రిలీ రోసోవ్, జాంకో స్మిత్, ప్రేనెలన్ సుబ్రాయెన్, జేమ్స్ విన్స్ (ఇంగ్లండ్)

ప్రీ సైనింగ్: జేసన్ హోల్డర్ (వెస్టిండీస్)

కాగా, ఇవాళ జరుగుతున్న వేలంలో పోలార్డ్‌తో పాటు ట్రెంట్ బౌల్ట్, ఫాఫ్ డుప్లెసిస్ మార్కీ ప్లేయర్లుగా బరిలో ఉన్నారు. మొత్తం 19 ఖాళీల కోసం ఇవాల్టి వేలం జరుగుతుంది. 2027 సౌతాఫ్రికా టీ20 లీగ్ జనవరి 17 నుంచి ఫిబ్రవరి 21 వరకు జరగనున్న విషయం తెలిసిందే.



## దశరథ మహారాజుగా అరుణ్ గోవిల్.. 'రామాయణం' నుంచి ఫస్ట్ లుక్!

బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. గతంలో రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో రాముడి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్, దశాబ్దాల తర్వాత మళ్లీ అదే రామాయణ కథలోకి రావడం విశేషం. ఒకప్పుడు ఒక తరానికి రాముడిని పరిచయం చేసిన ఆయన, ఇప్పుడు అయోధ్య రాజుగా రామాయణ ప్రపంచంలోకి తిరిగి వస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్ అంటూ చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ పోస్టర్‌లో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లుగా కనిపించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, అరుణ్ గోవిల్ కీలకమైన దశరథ మహారాజు పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మొదటి భాగం నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.



## బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు.




## సంక్రాంతి రేసు నుంచి 'విశ్వంభర' ఔట్.. మార్చిలో మెగాస్టార్ డబుల్ ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం.. 'విశ్వంభర'ను 2027 మహాశివరాత్రి సందర్భంగా మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వాస్తవానికి 'విశ్వంభర' ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇది సోషియో ఫాంటసీ కథ కావడంతో సినిమాలోని విజువల్స్, గ్రాఫిక్స్ అత్యంత సహజంగా, అద్భుతంగా కనిపించాలనే ఉద్దేశంతో మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పనులు చేయించినట్లు సమాచారం. క్వాలిటీ విషయంలో రాజీపడకపోవడం వల్లే సినిమా విడుదలలో ఆలస్యం జరిగినట్లు టాక్. ప్రస్తుతం సినిమా తుది కాపీకి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ.. భారీ స్థాయి చిత్రానికి సరైన విడుదల తేదీ, సోలో రిలీజ్ అవకాశాన్ని చూసుకుంటున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు సంక్రాంతి సీజన్ ప్రత్యేకమైనది. దీంతో 'విశ్వంభర' కూడా 2027 సంక్రాంతి బరిలోకి వస్తుందని గతంలో ప్రచారం జరిగింది. అయితే అదే సమయంలో చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మరో భారీ చిత్రం 'కాకా'ను జనవరి 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఒకే హీరో నటించిన రెండు భారీ చిత్రాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ లేకుండా 'విశ్వంభర'ను సంక్రాంతి రేసు నుంచి తప్పించి మార్చిలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 'విశ్వంభర'ను మహాశివరాత్రి సీజన్‌కు తీసుకురావడం వెనుక మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఫాంటసీ కథాంశం, దైవిక అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివరాత్రి పండుగ వాతావరణం మరింతగా కలిసొస్తుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే సంక్రాంతికి 'కాకా'తో సందడి చేయనున్న చిరంజీవి.. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మార్చిలో 'విశ్వంభర'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఒకే ఏడాది తొలి మూడు నెలల్లోనే మెగాస్టార్ నుంచి రెండు భారీ చిత్రాలు విడుదల కానుండటం అభిమానులకు డబుల్ ట్రీట్‌గా మారనుంది.



## 'ఆయా షేర్' వీడియో సాంగ్ విడుదల.. ఈ పాటతోనే 'ది ప్యారడైజ్'చిత్రానికి భారీ హైప్!

నేచురల్ స్టార్ నాని హీరోగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, మాస్ ఎలివేషన్స్‌తో 'ది ప్యారడైజ్' సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇక ఈ చిత్రానికి సంబంధించిన తొలి పాట 'ఆయా షేర్' ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుంది యూట్యూబ్‌తో పాటు డిజిటల్ వేదికలపై కూడా ఈ సాంగ్ అనేక రికార్డులు సాధించింది. దీంతో పాటు 'ది ప్యారడైజ్' మ్యూజికల్ ప్రమోషన్స్‌లో ఈ పాట కీలకంగా మారింది. తాజాగా ఈ పాటకి సంబంధించిన ఫుల్ వీడియో విడుదల చేశారు. ఈ పాటలోని నాని సిగ్నేచర్ స్టెప్పులకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. 'ఆయా షేర్' పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన హై-వోల్టేజ్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాసర్ల శ్యామ్ రాసిన ఎనర్జిటిక్ సాహిత్యానికి అద్దుల జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమదైన శైలిలో గాత్రాన్ని అందించారు. పాటలోని క్యాచీ ట్యూన్, పవర్‌ఫుల్ బీట్స్, మాస్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.యూత్, కాలేజీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఈ పాటకు మంచి క్రేజ్ ఏర్పడింది. సోషల్ మీడియా రీల్స్ నుంచి పబ్లిక్ ఈవెంట్స్, వేడుకల వరకు 'ఆయా షేర్' సందడి కనిపించింది. ముఖ్యంగా పాటలోని బీట్స్, హుక్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకోవడంతో ఇది సెలబ్రేషన్ సాంగ్‌గా మారిపోయింది. 'దసరా' వంటి ఊరమాస్ విజయాన్ని అందించిన శ్రీకాంత్ ఓదెల.. 'ది ప్యారడైజ్'లో నానిని మరింత రగ్గడ్, పవర్‌ఫుల్ పాత్రలో చూపించారు. నాని లుక్, బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఇప్పటివరకు కనిపించని విధంగా నాని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై అంచనాలు మరింత పెంచింది. కాయాదు లోహర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జుయల్, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512